టెన్త్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : జిల్లాలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా జరగాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం లక్కిరెడ్డిపల్లె జిల్లా పరిషత్ బాలికలు మరియు బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పరీక్షల నిర్వహణను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పరీక్ష కేంద్రాల వద్ద కొంతమంది బయట వ్యక్తులు గుంపుగా ఉండడంపై విద్యాశాఖ మరియు పోలీస్ అధికారులపై కలెక్టర్ అసంతృప్తి వెలిబుచ్చారు. బయట వ్యక్తులందరినీ పరీక్షా కేంద్రాలకు దూరంగా పంపించాలని, పరీక్ష మొదలైన పిదప కేంద్రాల్లోకి ఇతరులు ఎవరిని అనుమ తించరాదని సూచించారు. కట్టుదిట్టంగా పరీక్షలను -2లో

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం 21, మార్చి 2024 8 పేజీలు

శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల

ఏర్పాట్లు వేగవంతం చేయాలి

ఈవో శ్రీ ఎవి.ధర్మారెడ్డి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో ఏప్రిల్ 16న అంకురార్పణ, ఏప్రిల్ 17న శ్రీరామనవమి పర్వదిన ధ్వజారోహణముతో ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని టీటీడీ ఈవో శ్రీ ఎవి.ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై బుధవారం తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలో గల సమావేశ మందిరంలో ఈవో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ ఏప్రిల్ 22న జరుగనున్న శ్రీ సీతారాముల కల్యాణం ఏర్పాట్లను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కల్యాణం రోజున వచ్చే వేలాది మంది భక్తులకు అవసరమైన అన్నప్రసాదం, తాగునీరు, మజ్జిగ అందించేందుకు చక్కటి ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని విభాగాలు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకుని కల్యాణం రోజున భక్తులకు అందాల్సిన సౌకర్యాలపై -5లో

ప్రశాంత ఎన్నికలకు...

అన్ని పార్టీలు సహకరించాలి

ఎన్నికల నియమావళి ప్రతి ఒక్కరూ పాటించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ వివిధ రాజకీయ పార్టీ నాయకులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ ఎన్నికల నిర్వహణపై వివిధ రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... వచ్చే సాధారణ ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా ఎన్సిసి వైలేషన్స్ జరిగినట్లయితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉందని ప్రతి ఒక్కరూ ఎంసిసి నిబంధనలు తప్పక పాటించాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కుల, మత, ప్రాంతీయపరమైన విద్వేషాలు చేయడం, రెచ్చగొట్టేలా రాజకీయనేతలు ప్రవర్తించకూడదన్నారు. మసీదులు, చర్చిలు, దేవాలయాలు, ఇతర ప్రార్థన స్థలాల్లో ఎన్నికల ప్రచారం చేయకూడదన్నారు. అనుమతి లేకుండా బ్యానర్లు కట్టడం,లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేయడం, డబ్బులు పంపిణీ చేయడం, గోడలపై నినాదాలు రాయడం, పోస్టర్లు అతికించకూడదన్నారు. ఎన్నికల నిర్వహణ అధికారులు సి విజిల్ ద్వారా అందే ఫిర్యాదులపై తక్షణం స్పందించి సకాలంలో సమస్యలు పరిష్కరించాలన్నారు. ఎన్నికల సంఘం రూపొందించిన సి - విజిల్, నో యువర్ కాండిడేట్, ఓటర్ హెల్ప్ లైన్, వంటి యాప్ లను గూగుల్ ప్లే స్టోర్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చని, -5లో

ఇక ఓటరన్నకు రాచమర్యాదలు

విశాలాంధ్ర-పులివెందుల: అదిగో ఇదిగో అంటూనే ఐదేళ్ల కాలం పూర్తి కానుండటంతో ఎన్నికలు రానేవచ్చాయి. ఈ సమయంలో ఓటరన్నకు రాచ మర్యాదలు లభిస్తాయి. ఓటరన్నను ప్రసన్నం చేసుకోవడానికి రాజకీయ నాయకులు పోటీ పడతారు. హామీలమీదహామీలు గుప్పించడంలో కూడా పోటీపడతారు. ఓటరన్న కనిపించగానే బాగున్నావా ఎలా ఉన్నావ్ అంటూ లేదా వృద్ధులైతే ఆరోగ్యం బాగుందా అంటూ ఎక్కడలేని ప్రేమ, అప్యాయతను ఒలకపోయడం రాజకీయ నాయకులకు షరామామూలే. ఓటరు తెలిసినా తెలియకపోయినా బంధువయినా కాకపోయినా యోగక్షేమాలు తెలుసుకోవడంలో రాజకీయ నాయకులు దిట్ట. ఇప్పుడు ఎన్నికలు కూడా సమీపిస్తున్నాయి.ఇలాంటి సమయంలో ఎవ్వరు ఏమడిగా ఓకే చెప్పడం నాయకులవంతు. ఇక పట్నంతో పాటు పల్లెటూళ్లలో రాజకీయ సందడి కనిపిస్తోంది. సాధారణంగా సంప్రదాయ బద్దంగా వచ్చే పండుగలతో సమానంగా ఎన్నికలకు కూడా పండుగ వాతావరణాన్ని తలపిస్తాయి. నాలుగు దశాబ్దాల క్రితం ఓటకు లెక్కగట్టడం ప్రారంభమైంది. ఈ జాడ్యం ఇప్పటికీ నడుస్తోంది. ఒకప్పుడు వివిధ వాహనాలల్లో మైకు కట్టుకుని ప్రచారం సాగిం చేవారు. ఇందుకు కొంత మంది గ్రామీణులు కూడా పనిగట్టుకుని రాజకీయ నాయకులకు తోడు గా వెళ్లేవారు. కాలగమనంలో ఎన్నికల నిబంధనలను కఠినతరం చేయడంలో ప్రచారం ప్రభావం చాలా వరకు తగ్గిందని పలువు రు వ్యాఖ్యానిస్తున్నారు. ఓటర్లకు డబ్బు పంచడం రాజకీయ నాయకులకు అలవాటే. సాధారణంగా చాలా గ్రామాలల్లో వర్గ పోరు నడుస్తోంది. రెండుపార్టీల నాయకులు ఎవరి వర్గం తరు పున వారు ఓటర్లకు డబ్బులు పంపిణీ చేస్తారని కొంత మంది విశ్లేషకులు చెబుతున్నారు. నాలుగు దశాబ్దాల క్రితం ఓటుకు రూ.5లు ప్రారంభమైన ఈ దుష్ట సంస్కృతి ఇప్పుడు వేలమీద లెక్కించాల్సి వస్తోంది. కానీ ఓటరన్నను ప్రలోభ పెట్టవద్దని, ఎలాంటి తాయిలాలు అందివ్వద్దని ఎన్నికల కమిషన్ చెబుతోంది. కానీ ఆ నిబంధనలు ఆచరణలో సాధ్యంకాలేదు. ఓటును అమ్ముకోకూడదంటూ ప్రభుత్వ అధికారులతో పాటు వివిధ స్వచ్ఛంద సంఘాలు కూడా ప్రచారం చేస్తున్నాయి. ఎట్ట పరిస్థితుల్లోనూ ఓటును అమ్ముకోకూడదు. ఐదేళ్ల పాటు నిస్వార్థంతో పనిచేసే రాజకీయ నాయకుడి ఎన్నుకోవాల్సిన బాధ్యత ఓటరుపై ఉంది. ఓటరన్నకు తాయిలాలు, డబ్బులు పంపిణీ చేసే నీచ సంస్కృతికి చరమగీతం పాడాల్సిన అవసరం ఉంది. ఇందుకు ఓటరులో చైతన్యం కలిగేలా రంగస్థల నాటకాలు, వీధి నాటకాలు వంటి వాటిని కళారూపంలో ప్రచారం చేయాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా యువత కూడా రంగప్రవేశం చేసి ఓటరు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా చైతన్య పరచాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా అడుగులు వేద్దాం మన ప్రజాస్వామ్య విలువలను కాపాడుకుందామని ఆశిద్దాం.

అధైర్య పడొద్దు, అండగా మీకు మేమున్నాం

నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా ఎగువగొట్టివీడులో పర్యటించిన నారా భువనేశ్వరి

విశాలాంధ్ర-గాలివీడు : అన్యాయాన్ని ఎదుర్కొని నిజాన్ని గెలిపించుకోవాలని నారా చంద్రబాబు నాయుడి సతీమణి నారా భువనేశ్వరి పిలుపునిచ్చారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా గాలివీడు మండలం ఎగవ గొట్టివీడు గ్రామం నాగన్న గుట్ట పాలెంకు చెందిన మాజీ ఎంపీటీసీ, సర్పంచ్ ప్రభాకర్ నాయుడు కుటుంబాన్ని టీడీపి ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి,రాయచోటి నియోజక వర్గ టీడీపి అసెంబ్లీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ టీడీపి అభ్యర్థి సుగవాసి బాల సుబ్రమణ్యంలతో కలిసి పరామర్శించారు. ముందుగా వారికి గాలివీడు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున చేరుకొని ఘన స్వాగతం పలికారు. అక్కడ నుంచి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు మనోవేదనతో ప్రభాకర్ నాయుడు సతీమణి రెడ్డమ్మ మరణించడం -2లో

పుట్టా సమక్షంలో టీడీపీలోకి పలువురు చేరిక

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మునిసిపాలిటి 2వ వార్డు శెట్టి వారిపల్లె గ్రామానికి చెందిన వైకాపా రెండవ వార్డ్ కౌన్సిలర్ పొట్టదుర్తి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ కొప్పర్తి మధుసూదన్ రెడ్డి, పొలిమేర శివ శంకర్ రెడ్డి, పొలిమేర రాజగోపాల్ రెడ్డి, రవీంద్రారెడ్డి, తదితర వారి అనుచర వర్గం భారీగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలో మైదుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడమైనది. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తానని నాకోసం కష్టపడిన వారికి నేను ఎప్పుడు అండగా ఉంటా నని ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ మల్హోత్ర, పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, ద్వార్యల గురువి రెడ్డి, బివిఎల్ శ్రీనివాసులు, బిపి సుధ, బివిఎన్ శ్రీనివాసులు, ఏ పీ రవీంద్ర, ప్రొద్దుటూరు మున్నయ్య, కొండారెడ్డి, నరసింహులు, కటారి వీరన్న, శివ మోహన్ రెడ్డి, జనసెన కృష్ణమూర్తి, రామచంద్ర నాయుడు తదితర తెదేపా నేతలు, కార్య కర్తలు భారీగా పాల్గొన్నారు.

ఎస్టీ కాలనీకి రోడ్డు సౌకర్యం కల్పించాలి : సిపిఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలం ఎస్ కొత్త పల్లి గ్రామ పంచా యతీ పరిధిలోని ఎస్టీ కాలనీకి రోడ్డు సౌకర్యం లేక గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి రోడ్డు సౌకర్యం కల్పించాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య అధికారులను డిమాండ్ చేశారు. రోడ్డు సౌకర్యం కల్పించమని గిరిజనులు అడిగితే సర్పంచి భర్త రాజా గిరిజనులను చిన్నచూపు చూస్తూ అసభ్యంగా మాట్లాడు తున్నారని స్థానిక గిరిజనులు నియోజకవర్గ కార్యదర్శి దృష్టికి తెచ్చారు. సిపిఐ మండల కార్యదర్శి దార్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో బుధవారం ఎస్టీ కాలనీకి వెళ్లి రోడ్డును కార్యదర్శి పరిశీలించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఆసుపత్రికి వెళ్లాలన్న తీవ్రవస్తులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓట్లు వేయడానికి పోవాలన్న రావాలన్న ఇబ్బందులు పడుతున్నారన్నారు. గిరిజనులను అంటరాని వారిలా చిన్న చూస్తూ మాట్లాడిన సర్పంచి భర్త రాజా పై అన్నమయ్య జిల్లా కలెక్టర్ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

.. తనిఖీ చేసిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి) నిర్వహించాలని డిఈఓను ఆదేశించారు. అనంతరం పదవ తరగతి పరీక్షలు ఉదయం ఎన్ని గంటలకు మొదలవుతాయి, పరీక్షా కేంద్రంలోకి విద్యార్థులను ఎన్ని గంటలకు అనుమతిస్తున్నారు, కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కనీస సౌకర్యాలు ఉన్నాయా, త్రాగునీరు, వైద్య శిబిరం ఏర్పాటు తదితరాలపై పరీక్షా కేంద్రం హెడ్మాస్టర్, ఇన్విజిలేటర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు కట్టుదిట్టంగా జరుపుటకు చీఫ్ సూపరింటిండెన్స్, ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ అధికారులు కృషి చేయాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాలను 'నో ఫోన్ జోన్' గా ప్రకటించడం జరిగినదని మరియు ఎక్కడా కూడా మాస్ కాపీయింగ్ జరగకుండా పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్ను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీస్ మరియు విద్యాశాఖ అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రానికి ఎవ్వరు కూడా ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకువెళ్లకూడదన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం నందు అవసరమైన విధంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని స్థానిక పోలీస్ అధికారికి సూచించారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని విద్యాశాఖ మరియు పోలీస్ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో కాపీయింగ్ను పూర్తిగా అరికట్టాలని, కాపీయింగ్ ప్రోత్సహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి విద్యార్థి ఎటువంటి ఇబ్బంది లేకుండా పరీక్ష రాసే విధంగా కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ శివప్రకాష్ రెడ్డి, చీఫ్ సూపరింటిండెంట్లు, పోలీస్ అధికారులు, విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అధికారుల అలసత్వం, పాలకుల నిర్లక్ష్యంతోనే నీటి ఎద్దడి: సీపీఐ

విశాలాంధ్ర-కడప రూరల్ : గత నాలుగైదేం ళ్లుగా తాగునీటి సరఫరా సక్రమంగానే సాగినా ఈ సారి మాత్రం సమస్య మార్చిలోనే మొదలైందని దీనికి అధికారుల అలసత్వంతో పాటు ము దుచూపు లేకపోవడము, పాలక పార్టీల నిర్లక్ష్యం కారణంగానే ప్రస్తుత నీటి ఎద్దడికి కారణమని సిపిఐ నగర సహాయ కార్యదర్శి కేసి. బాదుల్లా ఆరోపించారు. బుధవారం పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో బాదుల్లా మాట్లాడుతూ పెన్నా లో పూర్తిగా నీళ్లు ఎండిపోయిన తర్వాత మైలవరం నుంచి నీరు విడుదల చేసినామని అధికారులు డాంబికాలు పలుకుతున్నారని నీరు ఎన్ని రోజులకు ఎండిపోతు న్నది అంచనా వేయలేక పోయిన దానికి సిగ్గుపడా లన్నారు. ఇంటి పన్ను, చెత్త పన్ను కోసం ఒకటి పట్టు నాలుగు సార్లు ఫోన్ చేసి విసిగించి వసూలు చేసే సచివాలయ సిబ్బందికి తాగునీరు ఎప్పుడు వస్తుందో తెలియజేయాల్సిన బాధ్యత లేదా అని ప్రశ్నించారు. ముస్లిం మైనార్టీలు పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉంటే మంచినీరు అందిం చలేని స్థితిలో నగరపాలక సంస్థ ఉండడం సిగ్గుపడాల న్నారు. ఒకప్పుడు ఏప్రిల్ లేదా మేలో కొరత ఎదుర్కొనే వారని ఇప్పుడు ప్రజలు మార్చి నుంచే ఇబ్బంది పడాల్సి వస్తున్నదనీ ఒకపక్క ఎండలు ముదురుతున్నాయని రవీంద్ర నగర్, అక్కాయ్యపల్లి, బాలాజీ నగర్, ఖలీల్ నగర్, కుమ్మరి కుంట తదితర ప్రాంతాల్లో నాలుగు రోజుల పైబడి ఒకమారు నీరు వస్తున్నదని తెలిపారు. ఎన్నడూ ట్యాంకర్ల కోసం చూడలేదని ఎదురు చూడలేని ప్రజలు ఇప్పుడు మాత్రం ఎదురుచూడాల్సి వస్తున్న దని చెబుతున్నారు. భూగర్భ జలాలు అడుగంటి పడిపోతాయని, బోర్లలో నూ నీరు అడుగంటుతా యని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్రానికి బిజెపి తీరని ద్రోహం చేసింది: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బిజెపి తీరని ద్రోహం చేసిందని మాజీ రాజ్యసభ సభ్యులు, పీసీసీ మీడి యా చైర్మన్ తులసి రెడ్డి ధ్వజమెత్తారు. వేంపల్లి లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిడిపి, వైసిపి, జనసేన పార్టీలు బిజెపి చేతిలో కీలు బొమ్మలుగా మారడంతోనే ఆంధ్రప్రదేశ్ కు సంబం ధించిన విభజన అంశాలు నెరవేరలే దన్నారు. విభజ న సందర్భంగా రూపొందిం చిన ఆ ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు నిర్మాణ బాధ్యత, రాజధాని నిర్మాణం, విశాఖ- చెన్నై పారిశ్రామిక కారిడార్, దుగరాజపట్నం ఓడరేవు రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ, కడపలో ఉక్కు పరిశ్రమ తదితర అంశాలను బిజెపి ప్రభుత్వం విస్మరించిందన్నారు. విభజన అనంతరం దురదృష్టం కొద్దీ అటు రాష్ట్రంలోనూ ఇటు కేంద్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాలేకపోయిందన్నారు. ఒకవేళ అధికారంలోకి వచ్చి ఉంటే ఈపాటికి ఎప్పుడో విభజన అంశాలు నెరవే ఉన్నారు. అనంతరం అధికారం చేపట్టిన టిడిపి, ప్రస్తుతం వైసీపీ రెండు ప్రభుత్వాలు కూడా ఆంధ్రప్రదేశ్ విభజన అంశాలు నెరవేర్చా లంటూ ఏ ఒక్క రోజు కూడా కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చిన దాఖ లాలు లేవన్నారు. ఇటీవల చిలక లూరిపేట మండల పరిధిలోని బొప్పూడి గ్రామంలో కూటమి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో కూడా మోదీ విభజన అంశాలపై ప్రస్తావించ లేదన్నారు. దీన్నిబట్టి చూస్తే 2024 ఎన్నికల్లో బిజెపి అధికారం చేపట్టిన విభజన అంశాలు నెరవేర్చే ఆసక్తి ప్రధాని మోడీకి లేదన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మోదీ అవలంబిస్తున్న వ్యతిరేక విధానాల వల్ల బిజెపి పట్ల అటు రాష్ట్రం ఇటు దేశంలో ప్రజలు అసంతృప్తిగా ఉన్నారన్నారు. రాష్ట్రం లో వైసిపి ప్రభుత్వం అవలం బిస్తున్న నియంతృత్వ పోకడల ను ప్రజలు వ్యతిరేకిస్తు న్నారన్నారు అందుకే ప్రజలు మార్పు కోరుకుంటు న్నారన్నారు. ఇప్పటికైనా ప్రజలు ఒక్కసారి ఆలోచించి 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అన్న రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రాజంపేట టీడీపీ అసెంబ్లీ అభ్యర్థిగా చమర్తి ?

విశాలాంధ్ర - సుండుపల్లె : రాజంపేట అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా చమర్తి జగన్మోహన్ రాజును తెలుగుదేశం పార్టీ అధిష్టానం నిర్ణయిం చినట్లు విశ్వశ నీయ సమాచారం. దీనికి సంబంధించి అధి ష్టానం అధికారికంగా ప్రకటించే అవకాశం అభ్యర్థి ఎంపిక విషయంలో తెదేపా పార్టీ జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబులు సుదీర్ఘంగా చర్చలు జరిపినట్లు సమాచారం. టికెట్ రేసులో జగన్మోహన్ రాజు, అసెంబ్లీ ఇంచార్జ్ బత్యాల చంగల్రా యుడు, చైర్మన్ పోలి వెంకట సుబ్బా రెడ్డి ల మధ్య హోరా హోరి గా పోరు నడుస్తుంది. కొద్దిరోజుల క్రితమే చంద్రబాబు నాయుడు స్వయం గా బత్యాలతో చర్చించారు. నియోజక వర్గంలో పార్టీ అభ్యర్థి గెలుపే ప్రామాణి కంగా ఎంపిక చేస్తామని చెప్పినట్లు సమా చారం. పార్టీ ప్రకటించిన అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని చంద్రబాబు నాయుడు సూచించినట్లు సమాచారం. అలాగే పోలి సుబ్బారెడ్డి తో పార్టీ అధినేత చంద్రబాబు తో చర్చించినట్లు తెలిసింది. పార్టీకి కష్టపడి వారందరికి సముచిత స్థానం కల్పిస్తామని సుబ్బారెడ్డికి హామీ ఇచ్చినట్లు తెలిసింది. క్షత్రియ సామా జిక వర్గం ఓట్ బ్యాంకు అటు రాజంపేట లోను ఇటు రైల్వే కోడూరు నియోజక వర్గాలలో ఉన్న నేపథ్యంలో జగన్ రాజు వైపు చంద్ర బాబు మొగ్గు చూపినట్లు సమాచా రం. పార్టీ అంత ర్గత సర్వే, సామాజిక సమీకరణలు, ఐవిఆర్ఎస్ సర్వే ఆధారంగా జగన్ రాజు అభ్యర్థిత్వానికి గ్రీన్ సిగ్నల్ లభించినట్లు సమాచారం. ప్రధానంగా సర్వేలో జగన్ రాజు వైపే ప్రజలు మొగ్గు చూపినట్లు తెలిసింది. దీనికి తోడు టిడిపి- జనసేన- బిజెపి పొత్తుకు తోడు క్షత్రియ సామాజిక వర్గం ఓటు బ్యాంకు తోడైతే గెలుపు సులువు అవుతుందని బాబు భావిస్తున్నట్లు తెలుస్తోం ది. రెండు మూడు రోజులలో అధినాయకు డు అధికారిక ప్రకటన వెలువడుతుందా ఇలాగే మరింత ఉత్కంఠ పెంచుతున్నారా...! తెలియాల్సిఉంది.

.. అండగా మీకు మేమున్నాం

(మొదటి పేజీ తరువాయి) జరిగింది. బుధ వారం వారి కుటుంబాన్ని పరామర్శించి తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా మీ కుటుం బానికి అండగా ఉం టుందని భరోసా కల్పించారు. రెడ్డెమ్మ చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంత రం ఆమె మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనపై నారా భువనేశ్వరి విరుచుకుపడ్డారు. గత ఐదేళ్ల పాలనలో టీడీపీ నేతలు కార్యకర్తలతో పాటు ప్రజలు అనేక రకాల సమస్యల ను ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. రానున్న రెండు నెలల్లో ప్రతి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమా నులు కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరూ ధైర్యంగా నిల బడి నిర్భయంగా ఓటు వేసి వేయించి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సీఎం చేసు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, గాలివీడు మండల టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని బుధవారం మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో దప్పిక తీర్చుకోవడం కోసం చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతా యన్నారు. దాతల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే చలివేంద్రాలలో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమం లో మానవతా సంస్థ చైర్మన్ కొండారెడ్డి, యాపిల్ మెడికల్ స్టోర్ యాజమాన్యం, మానవత సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

వారపు సంత వేలం పాట

విశాలాంధ్ర - సుండుపల్లె : మండలం కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో డివిజనల్ పంచాయతీ అధికారి పార్వతమ్మ ఆధ్వర్యంలో ఈవోపీఆర్డి సురేష్ బాబు పంచాయతీ కార్యదర్శులు రెవెన్యూ అధికారు లతో కలిసి వారపు సంతలకు వేలంపాట నిర్వహించారు. ఇందులో భాగంగా వారపు కూరగాయల సంత వేలం పాటను ఏటిగడ్డ రాచపల్లికు చెందిన గంగరాజు 17,లక్షల55 వేలు రూపాయలకు పడుకోగా పశువుల సంత వేలంపాటను పెద్ద బలిజపల్లెకు చెందిన రెడ్డిచర్ల వెంకటరమణ 7లక్షలు రూపాయలకు పాట పాడుకుని సొంతం చేసుకున్నారు. వేలంపాటలో పంచాయతీకి 24లక్షల 55 వేల రూపాయలు ఆదాయం. వేలం పాట అనంతరం, పంచాయతీ చట్ట ప్రకారం తీర్మానం చేశారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి సురేష్ బాబు, విఆర్ఓ రవిశంకర్, పంచాయతీ సిబ్బంది ఓబులేసు, అశోక్ పాల్గొన్నారు.

ఉపాధి సిబ్బంది ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే చర్యలు

విశాలాంధ్ర- రామాపురం : మేలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉపాధి సిబ్బంది ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే వారిపై చట్టరీత్యాచర్యలు తీసుకుంటామని ఎండిఓ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయంలో బుధవారం ఉపాధి ఫీల్డ్ సిబ్బందికి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమాలిని ఉల్లంఘిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఏ పార్టీకైనా సిబ్బంది ప్రచారంలో పాల్గొనవద్దని పాల్గొన్నా రు. ఉపాధి కూలీలకు పనులు కల్పించాలని ఫీల్డ్ సిబ్బందికి ఆయన అన్నారు. కూలీల సంఖ్య పెంచాలని నాణ్యమైన పనులు చేపట్టా లని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సురేంద్ర నాథ రెడ్డి. ఈసి శ్రీకాంత్ రెడ్డి . టిఏలు ఫీల్డ్ సిబ్బంది పాల్గొన్నారు.



పోలీసుల అదుపులో గంజాయి స్మగ్లర్లు

విశాలాంధ్ర - మైదుకూరు : కడప జిల్లా ఎస్పి సిద్దార్థ కౌశల్ ఆదేశాల మేరకు, మైదుకూరు డి.ఎస్.పి టి.వెంకటేశులు సూచనల మేరకు, రాబడిన సమాచారము పై, మైదుకూరు అర్బన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఏ.పీ.మస్తాన్, ఎస్సై ఎన్. రాజ రాజేశ్వర రెడ్డి,ఎస్సై బి. ఘణ మద్దిలేటి మరియు వారి సిబ్బంది ద్వారా నిఘా ఉంచి, నిన్నటి రోజు అనగా 19 వ తేదిన సాయంత్రము మూడు గంటల 30 నిమిషాలకు మైదుకూరు టౌన్ వీణ విజయ రామ రాజు కాలనీ నందు, గంజాయి స్మగ్లర్ లను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి సుమారు 12.కేజీలు 100 గ్రాములు బరువున్న ఎండు గంజాయి, ఒక మోటార్ సైకిల్ స్వాధీన పరచుకున్నారు.అరెస్ట్ కాబడిన ముద్దాయిలు 1మదెం సుస్మంత్ కుమార్, వయస్సు 21 సం,రాలు, గొల్లపల్లి గ్రామం, మైదుకూరు మండలం,2 గంధం సుబ్బారాయుడు, వయస్సు 35 సం॥రాలు, లక్ష్మి నగర్, చెన్నూరు టౌన్ 3 మేకల సునీల్ వయస్సు 20 సం॥ రాలు, శ్రీనివాసనగర్, ప్రొద్దుటూరు టౌన్,4 సాంబరావు వెంకటయ్య , వయస్సు 50 సం॥రాలు, వృత్తి వీణ విజయరామరాజు కాలనీ, మైదుకూరు టౌన్ ముద్దాయిల వద్ద నుండి 12 కేజీల 100 గ్రాములు గంజాయి విలువ సుమారు లక్షా ఇరవై వేల రూపాయలు ఉంటుందని అన్నారు.

రైతు ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మండలం గడ్డం వారిపల్లి గ్రామ రైతు పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకు న్నారు. తండ్రి నుండి వారసత్వంగా వచ్చిన భూమిని అన్న నుండి కొనుగోలు చేసిన భూమికి పరిహారం ఎందుకు ఇవ్వరు అంటూ మండిపడ్డారు. ఆరునెలలుగా పరిహారం ఇవ్వకుండా తిప్పుకుంటూ నేడు నన్ను తొక్కించి రోడ్డు వేస్తామంటున్నారని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ రెవిన్యూ అధికారికి డబ్బులు ఇవ్వకుంటే ఎక్కడి పని అక్కడే ఉంటుందని అన్నాడని చేతికొచ్చిన పంటను నాశనం చేసి రోడ్డు వేస్తున్నారని ఆవేదనతో ఆత్మహత్య యత్నం చేసానని రైతు ఆరోపణ చేశారు.ఉన్నత అధికారులు స్పందించి పరిహారం ఇవ్వకుంటే ఆత్మహత్యే శరణ్యం అని కన్నీరు మున్నీరు అయిన రైతు ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతుకు న్యాయం చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

ఉపాధి కూలీలకు సౌకర్యాల కరవు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రతి కూలికి ప్రభుత్వం ఒక మేటీలకు గతంలో గూడారాలు ఏఆర్పటుచేసిన ఇప్పట్లో కనీసం గుడారాలు కానీ, వారికి మంచినీళ్లు కానీ కూలీలకు వడదెబ్బ తగలకుండా మెడిసిన్ కిట్లు గాని అందించకపోవడంతో ప్రభుత్వతాల నుండి రావాల్సిన మెటీరియల్ అందించే విశయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఏ ఒక్క ఉపాధి కూలీకి సరైన చర్యలు ఎక్కడా, ఉపాధి కూలీలకు ఏమైనా జరిగిన అధికారుల బాధ్యత వహించాలని పలువురు మేటి సభ్యులు తెలియజేస్తున్నారు. ఉపాధి అధికారులు వచ్చామా పోయామా అనే వ్యవహారంలో ఉన్నారని మండలంలో సుమారు 1800మంది ఉపాధి హామీ పనులు చేస్తున్నారని ప్రభుత్వాలు నుండి వచ్చే మెటీరియల్ అందించే విశయంలో అధికారులు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని అధికారులు కూడ నచ్చిన వారికి మంచినీటి ఖర్చులు ఇస్తున్నారని మరి కొంతమందికి తాను సవితిప్రేమ చూపిస్తున్నారని మరో కొంతమందికి సవితిప్రేమ చూపిస్తున్నారని మండల స్థాయి అధికారులు నుండి ఫీల్డ్ అసిస్టెంట్లు వరకు ఇదే తరహాలోఇస్తున్నారని ఉపాధి కూలీలపై చివి ప్రేమను చూపించడం తగదని జిల్లా అధికారులు సంబంధించిన ఉపాధి అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాలలో రైతులకు ప్రభుత్వాలు జలసిరి కింద ఇచ్చిన బోర్లపై విచారణ జరిపేయాలని, అధికారులు ఇష్టారాజ్యంగా రైతుల దగ్గర నుండి చేతివాటంగా ఉపయోగించారని పలు ఆరోపణలు వస్తున్నాయి, జలసిరిపై విచారణ జరపాలని పలువురు రైతులు కోరుతున్నారు.

పూజ ఇంటర్నేషనల్ స్కూల్ జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ స్వాధీనం

శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్ స్వామి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాజారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉన్న పూజ ఇంటర్నేషనల్ స్కూల్ ను జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ స్వాధీన పరుచుకున్నట్లు శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్ స్వామి పేర్కొన్నారు. బుధవారం చౌడూరేలోని పూజ ఇంటర్నేషనల్ స్కూల్లో స్వర్గీయ రాజారెడ్డి సంస్మరణ మరియు నూతన యాజమాన్య కమిటీ నియామక కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 25సంవత్సరాల క్రితం స్థానిక వ్యాపారవేత్త బుశెట్టి రామ్మోహన్ ద్వారా పరిచయం ఏర్పడిందని అన్నారు. ఆ తర్వాత ఆయన అనేక సార్లు ఆయన విద్యాసంస్థలను స్వాధీనం పరుచుకో వాలని తనను చాలా సార్లు అడిగారని, అందువల్లనే స్వాధీనం చేసు కోవడం జరిగింద న్నారు. రాజారెడ్డి ఆశయాలకు అనుగుణంగా ఉన్నత విద్యను అందిస్తామన్నారు. ప్రముఖ వ్యాపారవేత్త బుశెట్టి రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేశామని, అందులో సెక్రటరీగా గౌరై శ్రీనివాసులు, ట్రెజరర్‌గా విష్ణుచింతన్ స్వామి, సహాయ కార్యదర్శిగా కిరణ్‌లను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బాబు, ప్రిన్సిపల్ జాన్సన్, వైస్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి సిబ్బంది పాల్గొన్నారు.

ఓటర్లకు అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-రాయచోటి: చిన్నమండెం మండలంలోని , కలిబండ, పడమటికోన, చిన్నర్సుపల్లి గ్రామాలలో ఓటర్లకు అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని తహసిల్దార్ ఆనంద్ కుమార్ మరియు ఎంపీడీవో రామకృష్ణ ఆధ్వర్యంలో స్వీప్ ఆక్టివిటీ ప్రోగ్రాము ను (ఓటరులకు అవగాహణ) నిర్వహించారు ఓటు వజ్రాయిదము ని ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వచ్చం దంగా తమ తమ ఓటు హక్కును వినియోగిం చుకోవాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు అర్హత కలిగి ఎవరికైనా ఓటు హక్కు లేకుంటే ఎన్నికల కమిషన్ చివరి అవకాశం ఇచ్చినందున ప్రతి ఒక్కరు ఓటు హక్కును కల్పించుకున్న వాళ్ళని సూచించారు ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, అంగన్వాడి వర్కర్లు, డ్వాక్రా మహిళలు, డ్వాక్రా సూపర్ వైజార్ పాల్గొనడం జరిగినది.

వేడుకగా వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట,కళ్యాణం

విశాలాంధ్ర-గాలివీడు: కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం గాలివీడు గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. భుధవారం మండల కేంద్రంలోని పెద్దూరు బ్రాహ్మణ వీధి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ జీవధ్వజ శిఖర ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది.స్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామి వారికి మంగళ స్నానాలు, అభిషేకాలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని పండితుల వేద మంత్రోచ్ఛారణల మధ్య కన్నుల పండువగా నిర్వహించారు. మండలములోని అన్ని గ్రామాల ప్రజలు ,భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.అర్చక స్వాములు, భక్తులను ఆశీర్వదించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. కల్యాణోత్సవం అనంతరం స్వామి వారి ఉత్సవ విగ్రహాలను శోభాయాత్ర ఊరేగింపును కోలాటాలు, భగవంతుని వేషధారణలు భక్తి పాటలుతో గాలివీడు పట్టణ పుర వీధులలో అత్యంత వైభవంగా ఆలయం ఉత్సవ కమిటి సభ్యులు,గ్రామస్థులు అధ్వర్యంలో శోభాయాత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర - కడప : కడప- తాడిపత్రి జాతీయ రహదారి వల్లూరు మండలం తప్పెట్ల గ్రామం వద్ద ద్విచక్ర వాహనం లారీని ఢీకొన్న సంఘటన మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. బుధవారం పోలీసులు అందించిన వివరాల మేరకు ద్విచక్ర వాహన దారుడు లారీని ఢీకొనడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడు అగ్రికల్చర్ అసిస్టెంట్ పవన్ కుమార్ గుర్తించారు. క్షతగాత్రుడు వల్లూరు మండలం దుగ్గాయ పల్లిలో అగ్రికల్చర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్నాడు. క్షతగాత్రుని చికిత్స నిమిత్తం కడప రిమ్స్ కు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో రిమ్స్ వైద్యులు ఏలూరు హాస్పిటల్‌కు తీసుకెళ్లమన్నా రు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు.

కురుబ మహేష్‌కు వైవీయూ డాక్టరేట్

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ స్కాలర్ కురుబ మహేష్‌కు వైవియు డాక్టరేట్ ను ప్రకటించింది. పిఎస్ అండ్ పిఏ శాఖ ఆచార్య జి. పార్వతీ పర్యవేక్షణలో "సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ఇన్ రూరల్ ఆంధ్ర ప్రదేశ్ - ఆపర్చునిటీస్ అండ్ ఛాలెంజెస్- ఏ స్టడీ ఆఫ్ సెలెక్టెడ్ గ్రామపంచాయతీ ఇన్ అనంతపురం డిస్టిక్" అనే అంశం పై పరిశోధన చేసి రూపొందించిన సిద్ధాంత గ్రంథాన్ని మహేష్ విశ్వవిద్యాలయ పరీక్షల విభాగానికి సమర్పిం చారు. వైవియు ఉపకులపతి ఆచార్యులు చింతా సుధాకర్ మార్గదర్శకంలో నియమితు లైన నిపుణుల బృందం మహేష్ రూపొందిం చిన పరిశోధన గ్రంథం అధ్యయనం చేసి డాక్టరేట్‌కు అర్హత ఉందంటూ ధృవీకరించారు. ఈ మేరకు కురుబ మహేష్‌కు డాక్టర్ ప్రొసీడింగ్స్ ను వైవియూ పరీక్ష నిర్వహణ అధికారి డాక్టర్ నల్లపురెడ్డి ఈశ్వర్ రెడ్డి జారీ చేశారు. ఈ సందర్భంగా పరిశోధకుని వైవియూ వీసీ ఆచార్య చింతా సుధాకర్, కులసచివుల ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్య, ప్రధానాచార్యులు ఎస్ రఘునాథ్ రెడ్డి, రాజనీతి శాస్త్రం మరియు ప్రభుత్వ పాలన శాస్త్రం సహ ఆచార్యులు, అధ్యాపకులు, పరిశోధనక విద్యార్థులు అభినందించారు.

భూకబ్జాదారులకు కొమ్ముకాస్తూ పేదలపై పెత్తనమా ?: డిహెచ్‌పీఎస్

విశాలాంధ్ర-బద్వేల్ : రెవిన్యూ యంత్రాంగం భూకబ్జాదారులకు కొమ్ముకాస్తూ పేదలపై పెత్తనం చెలాయించడం సిగ్గుచేటని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు నాగ దాసరి ఇమ్మానుయేల్ పేర్కొన్నారు. బుధవారం జె.వి భవన్ లో పట్టణ సమితి ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఇమ్మానుయేలు మాట్లాడుతూ బద్వేలు నియోజకవర్గంలో వేల ఎకరాలు అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను కాపాడలేని రెవెన్యూ యంత్రాంగ నిర్లక్ష్య వైఖరే నేటి భూ పోరాటాలకు నాంది అని తెలిపారు. గోపవరం మండలం పి పి కుంట వద్ద 1561 సర్వేనంబర్ లో సిపిఐ అనుబంధ సంఘమైన వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గత రెండు నెలల క్రితం భూ పోరాటం నిర్వహించారు. ఇక్కడ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు సంబంధించిన పేదలు బడుగు బలహీన వర్గాలు వందల సంఖ్యలో గుడిసెలు వేసుకొని ఎలాంటి సౌకర్యాలు లేనప్పటికీ అక్కడే కాపురం ఉంటూ జీవిస్తున్నారు. అధికార పార్టీ పాలకులు వారి అడుగులకు మడుగులు ఒత్తుతున్న రెవిన్యూ యంత్రాంగం కొంతమంది రౌడీ మూకలు శుక్రవారం జెసిబి తో వెళ్లి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి రెవిన్యూ పోలీసుల సమక్షంలో రౌడీ మూకలు స్త్రీలపై దాడి చేయడం సిగ్గుచేటు దుర్మార్గమైన చర్య అని ఈ సంఘటనను దళిత హక్కుల పోరాట సమితి తీవ్రంగా ఖండిస్తున్నదని తెలిపారు. పోలీసు యంత్రాంగం మీ సమక్షంలో దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని వారన్నారు. రెవెన్యూ యంత్రాంగం బద్వేలు నియోజకవర్గంలో కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాలు ఇళ్ల స్థలాలు స్వాధీనం చేసుకుని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అలాగే 1561 సర్వేనంబర్ లో గుడిసెలు వేసుకున్న వారికి ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని లేనిపక్షంలో నియోజకవర్గంలో దళితులను కూడగట్టి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. నియోజకవర్గంలో కబ్జాకు గురైన భూములను వందల ఎకరాలు బినామీ పేర్ల మీద ఉన్న భూములను అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో కంచెలు వేసిన భూములను వెలికి తీస్తామని ప్రభుత్వ పాలకుల తీరును ఎండగడుతూ వారికి వత్తాసు పలుకుతున్న రెవెన్యూ యంత్రాంగం గుట్టు రట్టు బట్టబయలు చేస్తామని వారు అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రమణ,మునిరత్నం, శేఖర్ విజయ్ రవి సుబ్బరాయుడు పాల్గొన్నారు.

వాలంటీర్స్, వైసీపీ నాయకుల రహస్య సమావేశం

విశాలాంధ్ర - కమలాపురం : సార్వత్రిక ఎన్నికలు జరగనున్న తరుణంలో ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు గ్రామ సచివాలయ వాలంటీర్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొనవద్దని అధికారికంగా ఉత్తర్వులు వెలువడిన విషయం అందరికి తెలిసిందే. అయితే కమలా పురం నగర పంచాయతీకి చెందిన ఆ పార్టీ నాయకులు మరియు వాలంటీర్స్ రహస్య సమావేశం ఏర్పాటు చేసుకొని ఎన్నికలలో ఆ పార్టీకి లబ్ది చేకూరే విషయాలపై చర్చిస్తున్న సమయములో స్థానిక మండల అభివృద్ధి అధికారుని జ్యోతి సమాచారం తెలుసుకోవడంతో స్థానిక వాలంటరీల రహస్య ప్రదేశానికి చేరుకున్నారు. మండల అభివృద్ధి అధికారిని రహస్య సమావేశం చేరుకునే సమయంలోపు అక్కడి నుండి వాలంటీర్స్ పరారయ్యారు. ఎన్నికల నియమావళి ప్రకారం వాలంటీర్స్ ఏ పార్టీకి కూడా సహకరించకూడదు. ఆమె గతంలో సమావేశం తెలిపారు. మండల అభివృద్ధి అధికారిని జ్యోతిని ఈ విషయంగా వివరణ కోరగా సమాచారం తెలుసుకున్న వెంటనే రహస్య సమావేశ ప్రదేశానికి చేరుకోగా గుర్తు తెలియని వ్యక్తులు పరారయ్యారని ఆమె తెలిపారు. అయితే పలు చరవాణి ఫోటోలు ఉన్నాయని వాటిని పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

40 కుటుంబాలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర - మైదుకూరు : దువ్వూరు మండలం చిన్న సింగన పల్లి గ్రామపంచాయతీ గొల్లపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు బి రామగోపాల్ రెడ్డి, బి బ్రహ్మానందరెడ్డి, బి మోహన్ రెడ్డి, పులి లక్ష్మిరెడ్డి, బి వెంకటరమణారెడ్డి, బి శివ శంకర్ రెడ్డి, పులి ఆంజనేయులు రెడ్డి, టీ నారాయణ రెడ్డి, బి నిరంజన్ రెడ్డి, వరదారెడ్డి, బి ఎం చిన్న ఓబులేసు, ఎం పెద్ద ఓబులేసు, బి ఈశ్వర్ రెడ్డి, బి వీరారెడ్డి, బి ప్రతాపరెడ్డి, వీరి తో పాటు వారి అనుచర వర్గం బుధవారం తెలుగుదేశం పార్టీ మైదుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడమైనది. ఈ సందర్భంగా పుట్టా మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈరోజు పార్టీలో చేరిన వారందరికీ ప్రముఖ స్థానం కల్పిస్తానని, నన్ను నమ్మి వచ్చిన కార్యకర్తలకు అండగా ఉంటానని, తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బొరెడ్డి వెంకట రమణారెడ్డి, సంజీవరెడ్డి, రాంబాబు, పాలిమేర రవీంద్ర నాథ్ రెడ్డి, బిజెపి కృష్ణారెడ్డి, రామలక్ష్మి రెడ్డి, వెంకటేష్, సంజీవరెడ్డి, తాటి శ్రీనివాసులు, నాగరాజు, హరి, కొట్టె నాగేశ్వరావు, ఆశీర్వాదం, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన అడిషనల్ ఎస్ఐ

విశాలాంధ్ర - సుండుపల్లి : మండల పరిధిలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాలను సుండుపల్లి మండలంలో స్థానిక జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ పరీక్ష కేంద్రాన్ని, అలాగే జీకే రాచ పల్లి పరీక్ష కేంద్రాన్ని, అలాగే రాయవరం పరీక్షా కేంద్రాన్ని ఎస్సై కె.వి లక్ష్మయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పోలీసు సిబ్బందిని నియమించమని, అలాగే పరీక్ష కేంద్రాల వద్ద ఆకతాయిలు అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారిపై కేసులు నమోదు చేస్తామని, పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థిని విద్యార్థులు పూర్తిగా సహకరించాలని, అడిషనల్ ఎస్సై కెవి లక్ష్మయ్య తెలిపారు.

నిష్పాక్షపాతంగా ఎన్నికల నిబంధనలు అమలు పరచాలి

టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో ఎన్నికల నిబంధనలు నిష్పాక్షపాతంగా అమలు పరచాలని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. ద్వారకా నగర్ లోని ఆయన నివాసంలో బుధ వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి నాయకులు 10 వాహనాల్లో ప్రచారా నికి వెళ్తున్నా ఎన్నికల కోడ్ లేదని, టిడిపి నాయకులకు మాత్రం ఓట్లు అడిగేందుకు ఎన్నికల నిబంధనలా అని ప్రశ్నించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ అన్ని పార్టీలకు ఒకే విధంగా ఎన్నికల నిబంధనలు వర్తింప చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సీఎం జగన్మోహన్ రెడ్డి సొంత జిల్లాకు అన్యాయం చేశారని, కడప వాసిగా డిప్యూటీ సీఎం నీటి సమస్యను తీర్చలేకపోయారని, ప్రజలు నీటి కోసం అల్లాడుతున్నారని, ప్రజా సమస్యలపై ఏమాత్రం చిత్తశుద్ధి లేదని ఆయన మండిపడ్డారు. టిడిపి అధికారంలోకి రాగానే ప్రతి ఇంటికి కొళ్లాయి కనెక్షన్ ఇచ్చి, నిరంతరాయంగా నీరు సరఫరా చేస్తామన్నారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యమన్నారు. కడప అసెంబ్లీ టిడిపి అభ్యర్థి రెడ్డప్ప గారి మాధవి మాట్లాడుతూ లకిత అనే అమ్మాయిని చంపిన పులిని పోలీసులు పట్టుకున్నారని, అయితే మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డిని హత్య చేసిన హంతకులను ఐదు ఏళ్ళు అయినా పట్టుకోలేక పోయారని ఆమె అన్నారు. మసీదు నుండి బయటికి వచ్చిన యువకున్ని బ్లేడుతో గాయపరిస్తే, ఆసుపత్రిలో ఉన్న యువకున్ని దాడికి ప్రోత్సహించిన వారే పరామర్శించడం ఎంతటి నయవంచన అన్నారు. నీటి కొరత తీర్చడంలో ఎమ్మెల్యే ఘోరంగా వైఫల్యం చెందార న్నారు. నీటి సమస్య మరింత జటిలంగా మారనుందని, కలెక్టర్, కార్పొరేషన్ కమిషనర్ నివారించాలన్నారు.

నేడు మదనపల్లెలో ఎంపీ మిథున్ రెడ్డి విస్తృత పర్యటన

- వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్

విశాలాంధ్ర-మదనపల్లె : రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి నేడు అనగా (గురువారం) మదనపల్లి పట్టణంలో విస్తృతంగా పర్యటిస్తారని, ఆయన పర్యటనను వైకాపా నాయకులు జయప్రదం చేయాలని అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి నిసార్ అహ్మద్ పేర్కొన్నారు. బుధవారం కాలనీ గేటులోని వైఎస్ఆర్సీపీ కార్యాలయంలో ఏపీ ఎండీసీ చైర్ పర్సన్ షమీమ్ ఎస్. అస్లాం, అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా, మున్సిపల్ చైర్ పర్సన్ వి.మనూజా రెడ్డిలతో కలిసి కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీతోపాటు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి పలు కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. ఇందులో భాగంగా మధ్యాహ్నం 2 గంటలకు మదనపల్లి టౌన్ జెసిఎం ఫంక్షన్ హాల్ (మిషన్ కాంపౌండ్)లో ప్రజా సంఘాలు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, పట్టణ ప్రముఖులు మదనపల్లి నియోజకవర్గ పెద్దలతో సమావేశం నిర్వహిస్తారన్నా రు. మధ్యాహ్నం గంటలకు మదనపల్లి టౌన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ (కాలనీ గేట్) నందు మదనపల్లి నియోజకవర్గ నాయకులతో సమీక్ష సమావే శం నిర్వహిస్తారన్నారు. సాయంత్రం 6 గంటలకు మదనపల్లి టౌన్ దేశాయ్ ఫంక్షన్ హాల్ ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా కౌన్సిలర్లు, మండల అధ్యక్షులు జేసిఎస్ కన్వీనర్లు మదనపల్లి టౌన్ ప్రముఖులతో సమావేశం నిర్వహిస్తార న్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ మదనపల్లి నియోజక వర్గంలో గెలుపే లక్ష్యంగా వైసిపి కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, సచివాలయం కన్వీనర్లు, జెసి ఇన్చార్జులకు ఎంపీ మిథున్ రెడ్డి దిశా నిర్దేశం చేస్తారన్నారు. కావున నియోజక వర్గంలోని మూడు మండలాల నుండి పార్టీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు తప్పక హాజరు కావాలన్నారు.

షాజహాన్ బాషాకు అపూర్వ స్వాగతం

విశాలాంధ్ర -మదనపల్లి : జనసేన టిడిపి మరియు బిజెపి మదనపల్లి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషాని మదనపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో మదనపల్లి జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు, నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ సభ్యులు మరియు చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీమతి ధారం అనిత, జనసేన సీనియర్ నాయకులు దారం హరి ప్రసాద్ మరియు మదనపల్లి పట్టణ అధ్యక్షులు నాయిని జగదీష్ ఆధ్వర్యంలో మదనపల్లి జనసేన నాయకులు కార్యకర్తలు మరియు వీర మహిళలు షాజహాన్ బాషాను బుధవారం రాత్రి అపూర్వ స్వాగతం పలికి, మర్యాదపూర్వకంగా జనసేన పార్టీ కార్యాలయానికి ఆహ్వానించి వారిని, వారి పరివారాన్ని సాలువలతో సత్కరించి షాజహాన్ బాషాకి పుష్పగుచ్ఛం అందజేసి మదనపల్లి జనసేన పార్టీ తరఫున వారికి సంపూర్ణ మద్దతు ప్రతి ఒక్కరు ఇస్తామని ముక్తకంఠంతో తెలియజేయడం జరిగింది. అలాగే ఈ సందర్భంగా దారం అనిత మాట్లాడుతూ మదనపల్లి జిల్లా కావడానికి తను ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, కచ్చితంగా ప్రభుత్వం రాగానే ఈ యొక్క మదనపల్లి జిల్లా విషయంలో ప్రభుత్వంతో మాట్లాడి మదనపల్లి నియోజకవర్గాన్ని జిల్లా చేయాలని ఈ సందర్భంగా కోరారు. అలాగే శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ కచ్చితంగా షాజహాన్ బాషాకి తన సంపూర్ణ మద్దతు ఉంటాదని తెలియజేశారు. ఈ సందర్భంగా మదనపల్లి ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా మాట్లాడుతూ కచ్చితంగా మదనపల్లి జిల్లా చేసేలాగా తాను మదనపల్లి నియోజకవర్గం ప్రజల తరఫున పోరాటం చేసి, మదనపల్లి జిల్లా సాధిస్తామని మదనపల్లిని తన ఇంటిగా భావించి తనవంతు సహాయ సహకారాలు అందించి తను ఎమ్మెల్యే కాగానే మదనపల్లిలో ఉన్న ప్రజల ప్రతి ఒక్క సమస్యలను తీర్చడమే తన లక్ష్యంగా పనిచేస్తానని అందరికీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు మల్లికా, రూప, రేఖ, మంజుల, సరోజమ్మ, భూదేవి, నందిని, శివమ్మ, సరస్వతి, రమణమ్మ, వెంకట, రమణమ్మ ,సుబ్బమ్మ, జనసేన నాయకులు చంద్రశేఖర్, కుప్పాల శంకర్, అశ్విత్, శ్రీనాథ్, సిద్దయ్య, శ్రీనివాసులు శంకర్, అశోక్, గంగాధర్, శీన, పతి, మల్లికార్జున, సుప్రీం హర్ష, జనసేన సోను, యాసీన్, పవన్, చంద్ర, యోగి బాబు, వసంత్, సత్య, నవాజ్, అభినవ్, రియాన్, గోపాల్, గురు రాయల్, వినయ్, బాలు, కిరణ్, సాయి, భాను, సందీప్, నవీన్, కౌశిక్, రమేష్, కిరణ్, చిన్న రెడ్డి, గణేష్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

దంపతులు ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర -మదనపల్లి : బి.కొత్తకోటలో దంపతులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. జిల్లా ఆస్పత్రి ఔట్ పోస్టు కథనం మేరకు.. బి కొత్తకోట రంగసముద్రం రోడ్డులో కాపురం ఉంటున్న దంపతులు బాలాజీ(35) అశ్వినికి(27)కు పెళ్లి జరిగి 9 సంవత్సరాలు అయినప్పటికీ పిల్లలు కలగ లేదు. దీంతో ఇద్దరూ బుధవారం మధ్యాహ్నం గొడవ పడ్డారు. మనస్తాపం చెందిన అశ్విని ఇంట్లో వున్న పురుగు మందు తాగడంతో గమనించిన భర్త బాలాజీ ఆ వెంటనే ఆమె దగ్గర ఉన్న పురుగు మందు డబ్బా తీసుకొని తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డారు. కుటుంబీకులు గమనించి బాధితులను మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించగా డాక్టర్లు వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి చికిత్స పొందుతున్నారు..

అంతు చిక్కని ఓటర్ నాడీ.!

విశాలాంధ్ర -రాజంపేట: 2024 సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండడంతో రాజకీయ పార్టీల్లో హడావుడి మొదలైంది. ఇప్పటికే రాజంపేట నియోజకవర్గంలో అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు ముఖ్య నేతలతో సమావేశాలు నిర్వహిస్తూ తమదైన శైలిలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. వైసీపీ రకరకాల పేర్లతో కార్యక్రమాలు చేపడుతూ సంక్షేమ పథకాల గురించి ప్రచారం చేసుకుంటున్నారు. మరోవైపు పీలేరు లో జరిగిన రా.. కదలిరా బహిరంగ సభ విజయవంతం కావడంతో టిడిపి శ్రేణులు జోష్ మీద ఉన్నట్లు తెలుస్తోంది. జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించడంతో పార్టీ శ్రేణుల్లో రెట్టింపు ఉత్సాహం కనిపిస్తోంది. వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన కలిసి పోటీ చేస్తాయని ఇరుపార్టీల అగ్రనేతలు ఇప్పటికే ప్రకటించడంతో రెండు పార్టీల క్యాడర్ బలంగా కనిపిస్తుంది. తెలుగుదేశం, జనసేన పొత్తులో భాగంగా రాజంపేట నియోజకవర్గంలో టికెట్ ఎవరికి వచ్చినా అందరూ ఒకే తాటిపైకి వచ్చి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని నిర్ణయించుకుని ముందుకు సాగుతున్నారు. ఇక నాలుగేళ్ల నుంచి స్తబ్దుగా వున్న బీజేపీ నేతలు.. ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గం మార్పుతో ఇప్పుడిప్పుడే రోడ్డెక్కి ప్రజా సమస్యలపై ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఒక్క ఛాన్స్ పేరుతో వచ్చిన వైసిపి అభివృద్ధిని పూర్తిగా గాలికొదిలేసి, లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేస్తూ సంక్షేమ పథకాలకే ప్రాధాన్యం ఇస్తున్న వైసీపీ ప్రభుత్వంపై ప్రజలు నుండి అసంతృప్తి వ్యక్తం వ్యక్తం అవుతోంది. దీనికి తోడు విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెంచేయడం, నిత్యావసర సరకుల ధరలను నియంత్రించ లేకపోవడం, ఆస్తి విలువ ఆధారంగా ఇళ్ల పన్నులు పెంపు, కొత్తగా వసూలు చేస్తున్న చెత్తపన్ను, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పెట్రోల్, డీజిల్ ధరలు ఏపీలో మాత్రమే అధికంగా వుండడంతో నెలవారీ కుటుంబ ఖర్చులు రెట్టింపు అయ్యాయని ప్రజల నుండి విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి.

వైసిపి కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గం చిట్వేలి మండల పరిధిలోని అంబేద్కర్ విగ్రహం సర్కిల్ సమీపం లో బుధవారం ఉదయం వైసిపి చిట్వేల్ మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు వైసిపి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు నాయకులకు అందుబాటులో ఉండే విధంగా కార్యాలయాన్ని ప్రారంభించా మన్నారు. ఎన్నికలు దగ్గర పడే కొద్ది యుద్ధానికి కార్యకర్తలు నాయకులు సిద్ధం కావాలన్నారు. వ్యూహాత్మకంగా కూటమి పునాదులను పేకలించివేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించామన్నారు. జగనన్న రుణం తీర్చు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి, అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ముప్పాల హేమసవర్మ, ఏపీ టూరిజం డైరెక్టర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి, స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ మలిశెట్టి వెంకటరమణ, కోడూరు వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి,కసరం అరుణ, సీనియర్ నాయకులు ఎల్వి మోహన్ రెడ్డి, ఎంపిపి చంద్ర, సర్పంచి మహేష్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో పలు కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర -కమలాపురం : మండల పరిధిద లోని ఎర్రగుడి పాడు గ్రామ పంచాయతీకి చెందిన పలు కుటుంబాలు వైఎస్ఆర్సిపి పార్టీ నుండి. టిడిపి పార్టీ లోకి చేరారు. బుధవారం వైఎమ్ కృష్ణారెడ్డి. మహేశ్వర్ రెడ్డి పందిళ్లపల్లె వై జి రంగారెడ్డి ఆధ్వర్యంలో పలు కుటుంబాలు స్థానిక రైల్వే గేట్ సమీపంలోని తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో తెలుగు దేశం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీ కండువ వేసి వారిని ఆహ్వా నించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి వారిని ఆర్థికంగా అభివృద్ధి చేసే బాధ్యత చంద్రబాబు నాయుడు తీసుకుంటారని. పుత్తా నరసింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

..అన్నిపార్టీలు సహకరించాలి

(మొదటి పేజీ తరువాయి) వాటి ద్వారా చాలా సమాచా రాన్ని పొందవచ్చునన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ సిబ్బందికి పోలింగ్ మెటీరియల్ అందించడంలో ఎలాంటి లోటుపాట్లు ఎదురుకాకుండా తగు ఏర్పాట్లు చేయాల న్నారు. ప్రతిరోజు వార్తా పత్రికలలో వచ్చే అడ్వర్స్ న్యూస్ పై అధికారులు వెంటనే స్పందించాలన్నారు. జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీవోలు ఎం సి సి వై లైసెన్స్ జరగకుండా ఎప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఉండాలన్నారు. రిటర్నింగ్ అధికా రులు పోలీస్ చెక్ పోస్ట్ లను తరచూ విజిట్ చేస్తూ ఉండాలని ప్రతి చెక్ పోస్ట్ నందు వీడియోగ్రఫీ చేయిం చాలన్నారు. ఓ టర్ జాబితాకు సంబంధించి వచ్చిన అన్ని ఫార్మ్స్ పెండింగ్ లేకుండా త్వరితగతిన పరిష్కరించాలన్నారు. నామినేషన్లు స్వీకరణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. నామినేషన్ జరిగే సమయంలో వీడియో గ్రఫీ, ఫోటో గాఫీ తప్పక చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఏ ఎస్ పి డాక్టర్ రాజ్ కమల్, డిఆర్ఓ సత్యనారాయణ, రాయచోటి, మదనపల్లి, రాజంపేట ఆర్డీఓలు రంగస్వామి, హరిప్రసాద్, మోహన్ రావు, ఆర్వోలు, నోడల్ అధికారులు రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేశా ఆదరించండి

- శ్రీకాంత్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జగన్ పాలనలో ఇంటింటికీ సంక్షేమ పథకాలతో ఎంతో అభివృద్ధి చేశామని ఫ్యాన్ గుర్తుకు ఓటు గెలిపించాలని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు.బుధవారం సంబేపల్లె మండలం ఎస్ సోమవరం గ్రామంలోని అగ్రహారంలో నల్లగంగమ్మ ఆలయం వద్ద కార్యకర్తలు నాయకులు ప్రజలతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటిం టా ప్రచారం ప్రారంభించారు . గ్రామంలోని అగ్రహా రం, హరిజనవాడ, దేవలంపేట , బావులకాడపల్లె లలో నిర్వహించారు ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్లి జగన్ ప్రభుత్వంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని వివరిస్తూ, గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ ఓటును అభ్యర్థించారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఏ అభ్యర్థిగా తనకు, ఎంపి అభ్యర్థిగా మిథున్ రెడ్డి కి మరోమారు అవకాశం కల్పించాలని శ్రీకాంత్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. దివంగత ముఖ్యమంత్రి వై ఎస్ ఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి కంటే మరింత అభివృద్ధిని వారి తనయుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసి చూపించారని, మరోసారి జగన్ ను సీఎం చేసుకుంటే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నా రు .సీఎం జగన్ ప్రవేశపెట్టిన నవరత్న పథకాలు తో ప్రతి ఇంటికీ లబ్ది చేకూరిందన్నారు. డ్వాక్రా రుణాలను పూర్తిగా మాఫీచేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకు న్నారన్నారు. దళితుల సంక్షేమం ,అభివృద్ధికి జగనన్న కృషి చేశారన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి మైనారి టీలుకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించారని, నేడు సీఎం జగన్ మైనారిటీల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని, ఉర్దూను రెండో అధికార భాషగా గుర్తించారన్నారు.ఈ కార్యక్రమంలో టి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి ,మాజీ జెడ్పిటిసి గొర్ల ఉపేంద్ర రెడ్డి, సర్పంచులు చిదంబ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డి మోహన్, వెంకటరమణ నాయక్ డిసిసిబి డైరెక్టర్ స్టేట్ వెంకట్రామిరెడ్డి, వైస్ ఎంపీపీ పొత్తూరి రవీంద్రనాయు డు ,గొల్ల రమేష్ రెడ్డి, పాల వెంకటరమణ, నాయుడు , అమీర్ భాష,బిసి సెల్ నియోజకవర్గ కన్వీనర్ నాగరాజు యాదవ్,అమర నాథ రెడ్డి, వసంతు శ్రీనివాసులురెడ్డి,ఎంపిటిసి లు శ్రీధర్ రెడ్డి,బిసి సెల్ విజయభాస్కర్, నాయకులు లయన్ అశోక్ రెడ్డి, భాను, మధు, ఆర్ ఎం పి రామ్ మోహన్,వాయల్పాటి ఆనంద్ కుమార్ రెడ్డి,శంకరయ్య నాయుడు, తిరుపాల్ నాయక్, కిషోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని మస్జిద్ ఏ ఫజల్ మసీద్ దగ్గర తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం బుధవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ విందులో కడప తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ వీఎస్ అమీర్ బాబు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలం దరికీ రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలియజేశారు.రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అఖండ మెజార్టీ స్థానాలు సాధించి మన ప్రియతమ నాయకులు నారా చంద్రబాబు నాయుడు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి అవ్వాలని చెప్పి ముస్లిం మైనార్టీ సోదరులందరూ కలిసి ప్రత్యేకమైన ప్రార్థన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెహమాన్,ఇలియాస్ , నూర్ భాషా, మసీద్ కమిటీ సభ్యులు తదిరులు పాల్గొన్నారు.

సార్వత్రిక ఎన్నికలపై సమావేశం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : బద్వేల్ రిటర్నింగ్ అధికారి వారి ఆదేశాల మేరకు మండల స్త్రీ శక్తి భవన్ నందు తహసీల్దార్, ఎంపీడీఓ, స్టేషన్ హౌసింగ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో బుధవారం సార్వత్రిక ఎన్నికలు 2024 గురించి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సెక్టార్ అధికారులు పంచాయతీ సెక్రటరీలు, గ్రామ రెవిన్యూ అధికారులు, బియల్ఓలు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేయవలసిన వసతులు, సదుపాయాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి. శిరీష, ఎంపీడీఓ వరప్రసాద్ రావు, ఎంహెచ్ఓ మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు.

.. వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి) ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఎండ వేడిమి నుంచి ఉపశమనం కల్పించేందుకు భక్తులు నడిచే ప్రాంతాల్లో కూల్ పెయింట్ వేయాలని, అవసరమైన చోట్ల చలువపందిళ్ళు ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఊరే గింపు నిర్వహించే వాహనాలు, రథానికి సంబంధించిన పటిష్టతను పరిశీలించి ఫిట్నెస్ సర్టిఫికేట్ తీసుకోవాలన్నారు. సీతారాముల తలంబ్రాల ప్యాకింగ్కు 300 మంది, కల్యాణం రోజున భక్తులకు అన్నప్రసాదాలు, తలంబ్రాల పంపిణీకి దాదాపు 2 వేల మంది శ్రీవారి సేవకులను సిద్ధం చేసుకోవాలన్నారు. అత్యవసర వైద్య పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు వీలుగా అంబులెన్సులు సిద్ధంగా ఉంచు కోవాలని, ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటుచేసి తగినన్ని ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచుకోవాలని వైద్య అధికారులకు సూచించారు. సాంస్కృతిక, సంగీత కార్యక్రమాలకు సంబంధించిన ప్రణాళిక త్వరితగతిన సిద్ధం చేయాలన్నారు. కల్యాణం రోజున భక్తుల రవాణా, వసతి, పార్కింగ్ కల్పించేందుకు ఆర్టిసి అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. . ఈ సమావేశంలో జేఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్, ఎస్వీబిసి సిఈవో షణ్ముఖ కుమార్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇలు జగదీశ్వర్ రెడ్డి, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, ఎస్టేట్ ఆఫీసర్ గుణభూషణ రెడ్డి , డెప్యూటీ ఈవోలు నటేష్ బాబు, ప్రశాంతి, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

బాలాజీ రెస్టారెంట్ ప్రారంభం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర సమీపంలో రాజంపేట బైపాస్ రోడ్డు పెట్రోల్ బంక్ ప్రక్కన బాలాజీ రెస్టారెంట్ ను బుధవారం డిప్యూటీ సీఎం అంజద్ భాషా, మేయర్ సురేష్ బాబులు ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సువిశాల మైన ప్రాంతంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో బాలాజీ రెస్టారెంట్ మంచిగా అభివృద్ధి చెందాలని ఇలాంటి బ్రాంచీలు ఇంకా నగర సమీపంలో భవిష్యత్తులో ప్రారం భించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రారెడ్డి ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ దుర్గాయపల్లి మల్లికార్జున్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం బాలాజీ రెస్టారెంట్ అధినేతలు భాస్కర్ రెడ్డి, రామమూర్తి రెడ్డి లు మాట్లాడుతూ మా రెస్టారెంట్లో శుచికి శుభ్రతకు రుచికరమైన ఇండియన్, చైనీస్, తందూరి బిర్యానీ, భోజనం, టి, కాఫీ, టిఫిన్ అలాగే ఐస్ క్రీమ్స్, మోక్టైల్స్ వంటకాలతో అందరికీ అందుబాటులో మీకు నచ్చే విధంగా ఆర్డర్లపై ఇవ్వబడునున్నారు. ఈ కార్యక్రమంలో సర్వేశ్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, కిరణ్, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

మండలంలో 11 మంది వాలంటీర్లు తొలగింపు

ఎంపిడిఓ శంషాద్ భాను

విశాలాంధ్ర -మైలవరం : మం డలం లోని 11 మంది వాలంటీర్ల ను విధుల నుండి తొలగించినట్లు మండల అభి వృద్ధి అధికారిని శంషాద్ భాను తెలిపా రు. ఈ నెల 17వ తేదీన జమ్మలమడు గు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఎన్నికల నియామ వళిని అతిక్రమిం చడంతో దొమ్మ రానం ద్యాల 1 లోని 11మందిని తొలగిం చడమైనదని అన్నారు. విధుల నుండి తొల గించన వాలింటర్లు సెల్ ఫోన్ మరియు బయోమెట్రిక్ డివైస్ లను పంచాయతీ కార్యదర్శి కీ ఇవ్వాలని లేని పక్షం లో క్రిమినల్ చర్యలు తప్పవాని హెచ్చరిం చారు.ఎన్నికల ప్రచారం లో ఎవ్వరు కూడా పాల్గొనవద్దని పేర్కొన్నా రు. ఎన్నికల నియమావళి ని అను సరించి నడుచుకోవాలని సూచించారు.

ప్రసాద్ బాబుకు శుభాకాంక్షల వెల్లువ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: తెలుగుదేశం పార్టీ రాష్ట్రకార్య నిర్వాహక కార్యదర్శిగా నూతనంగా ఎన్నికయిన సందర్భంగా సుగవాసి ప్రసాద్ బాబుకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా పలువురు కార్యకర్తలు, నాయకులు ఆయనకు గజమాలలతో సత్కరించి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలను తెలియజేస్తున్నారు. అనునిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ కార్యకర్తలను పార్టీ నాయకులకు రక్షణ కవచంల కాపాడుకుంటున్న సందర్భంగా పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు గుర్తించడంతో ఈ పదవి దక్కిందని భవిష్యత్తులో మరెన్నో ఉన్నత స్థాయికి ఎదగాలని కలిసిన నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

ఆవిష్కార్ జాతీయస్థాయి విజేతలుగా మిట్స్ విద్యార్థులు

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లిలో బి.టెక్ - కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలో మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఆవిష్కార్ – స్టూడెంట్ ఇన్నోవేషన్ కాంపిటీషన్ ఫర్ స్టార్ట్ అప్‌లో ఐడియా ప్రెజెంటేషన్ ఈవెంట్‌లో ప్రతిభ కనపరిచి జాతీయ స్థాయిలో విజేతలుగా నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. మంగళగిరి లోని కె.ఎల్ యూనివర్సిటీలో జరిగిన పోటీలలో సి. ప్రణతి, లక్ష్మి తనూజ మరియు నాగాశ్వేతలు ఐడియా ప్రెజెంటేషన్ వెంట్ లో సెమి రోబోటిక్ వీడ్ కట్టర్ అండ్ సాయిల్ మానిటరింగ్ సిస్టంను ప్రదర్శించి నందుకు గాను జాతీయ స్థాయిలో టాప్ 3 వ స్థానం లో నిలిచినట్లు ఆయన అన్నారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రము మరియు జ్ఞాపికను అందజేసినట్లు, ఈ విద్యార్థులను కరెస్పాండెంట్ డాక్టర్. యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ శ్రీదేవి తదితరులు అభినందనలు తెలియాజేశారు.

క్వారీ కార్మికుడు అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లి మండలం బండకింద పల్లి వద్ద వుండే క్వారీలో మంగళవారం రాత్రి కార్మికుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. మృతి చెందిన వ్యక్తి రాజస్థాన్ రాష్ట్రం, నాగూర్ జిల్లా, జగదీష్ పురం కు చెందిన నారాయణ రామ్ కుమారుడు కుకుమారాం(48), డీకే క్వారీలో సుమారు 20 ఏళ్లుగా కార్మికునిగా పని చేస్తున్నాడని మృతుని బంధువులు తెలిపారు. అనుమానస్పద స్థితిలో చనిపోయిన కుకుమారాం కు యాజమాన్యం నుంచి సుమారు 20 లక్షల వరకు బకాయి రావాల్సి ఉండగా యాజమాన్యంతో గొడవ పడ్డట్టు తెలిసింది. అయితే తను ఉంటున్న క్వారీలోని షెడ్డులో కుకుమారాం గాయలతో అపస్మారక స్థితికి చేరుకుని ఉండడాన్ని సహచరులు గుర్తించి బాధితున్ని వెంటనే మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు పరీక్షించి వైద్యం అందిస్తుండగా కుకుమారాం మృతి చెందాడు. రాజస్థాన్ రాష్ట్రం కావడంతో క్వారీ యాజమాన్యం గుట్టుగా మృతదేహన్ని రాజస్థాన్ కు తరలించే ప్రయత్నం చేస్తోంది. అనుమానస్పద స్థితిలో చనిపోయిన వ్యక్తి శరీరంపై రక్త గాయాలు ఉండడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ విషయమై మదనపల్లి తాలూకా సిఐని సేకరణ వివరణ కోరగా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని చెప్పారు. వెంటనే జిల్లా ఆసుపత్రికి సిబ్బందిని పంపించి వాస్తవాలు తెలుసు కొంటామని తెలిపారు.

షాజహాన్ బాషాకు జన నీరాజనం

విశాలాంధ్ర-రామసముద్రం :మదనపల్లె తెలుగుదేశం బిజెపి జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా కు జనం నీరాజనం పలి కారు. బుధవారం ఆయనకు టిడిపి జనసేన బిజెపి శ్రేణులు చెంబ కూరు మూడు రోడ్ల కూడలి నుండి టిడిపి మండల అధ్యక్షుడు గౌని వారి విజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు చంబకూరు వరకు ర్యాలీగా వెళ్లారు మండల కేంద్రమైన రామసముద్రంలో పూలమాలలు వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు స్థానిక చెక్ పోస్ట్ కూడలిలో వాల్మీకి మహర్షి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు అనంతరం కర్ణాటక రాష్ట్రంలోని కురడ మల్లె లో వినాయకునికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు కురిజల పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీలను అమలు చేస్తుందని చెప్పారు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో నడవాలంటే చంద్రబాబు నాయుడు కే సాధ్యమని చెప్పారు బిరదేపల్లి గ్రామంలో మహిళలు మంగళహారతులు ఇచ్చి షాజహాన్ భాషకు స్వాగతం పలికారు ఈకార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీ రామ్ చిన్న బాబు గౌని వారి శ్రీనివాస్ గౌడ్ గౌని వారి ప్రదీప్ రెడ్డి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ కార్యనిర్వాహక కార్యదర్శి రాటకొండ మధుబాబు టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ విద్యాసాగర్ విజయమ్మ మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి అన్వర్ భాష మండల మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కృష్ణంరాజు స్థానికం రాజేష్ వెంకటరమణ డాక్టర్ శివ వేణు మాజీ జెడ్పిటిసి సభ్యులు శివ శంకర్ ముని వెంకటస్వామి మాజీ మాజీ సర్పంచ్ చలపతి నాయుడు సర్పంచ్ ఇంజమ్ వెంకటరమణ తిప్పన్న శంకర్ నాయుడు పెద్ద ఎత్తున కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

నారా భువనేశ్వరికి ఘన స్వాగతం పలికిన నల్లారి కిషోర్

విశాలాంధ్ర-పీలేరు: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా రోడ్డు మార్గాన పీలేరు నుంచి రాయచోటి గాలివీడుకు వెళ్లే మార్గంలో పీలేరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పుష్పగుచ్చం ఇచ్చి ఘన స్వాగతం పలికారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున టిడిపి కార్యకర్తలు, శ్రేణులు, నాయకులు, నేతలు పాల్గొని నారా భువనేశ్వరికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి అందరికీ అభివాదం చేస్తూ నిజం గెలవాలి రానున్న ఎన్నికలలో తెలుగు దేశం పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు టిడిపి జనసేన భాజపా కార్యకర్తలు కృషి చేయాలని ఉద్బోధించారు. అదేవిధంగా అక్కడ చేరుకున్న టిడిపి శ్రేణులు నాయకులు కార్యకర్తలు నల్లారి కిషోర్ అభిమానులు పెద్ద ఎత్తున నారా చంద్రబాబు నాయుడు సీఎం చంద్రబాబు, సీఎం నారా చంద్రబాబు, పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అందరిని నారా భువనేశ్వరి అభివాదాహం చేస్తూ రాయచోటికి పయనమయ్యారు.

పీలేరులో టిడిపి జెండా ఎగరాలి-చంద్రబాబుకు కానుకగా ఇవ్వాలి నల్లారి కిషోర్

విశాలాంధ్ర-పీలేరు: జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో పీలేరు నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగరవేయాలని అదేవిధంగా చంద్రబాబు నాయుడుకి కానుకగా ఇవ్వాలని పీలేరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కార్యకర్తలకు దశ దిశ నిర్దేశా%శీ% చేశారు. బుధవారం తిరుపతి రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 6 మండలాలకు సంబంధించిన నియోజకవర్గ టిడిపి కార్యకర్తలు శ్రేణులు లకు ఆయన దిశ దిశ నిర్దేశం చేస్తూ కన తెలుగుదేశం, జనసేన, భాజపా (కూటమి) సంయుక్తంగా కలసి ప్రతి కార్యకర్త తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన తొలి మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యపరిచి పీలేరు నియోజకవర్గంలో కనివిని ఎరుగని రీతిలో అత్యధిక మెజార్టీతో తమను ఆదరించి గెలిపించి టిడిపి జెండా ఎగురవేయుటకు కృషి చేయాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాలకు సంబంధించిన టిడిపి శ్రేణులు నాయకులు నేతలు పాల్గొన్నారు.

ఎంజెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-పీలేరు: స్థానిక ఎం జె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల నందు కళాశాల వ్యవస్థాపకులు చైర్మన్ వెంకటరమణారెడ్డి తృతీయ వర్ధంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహిం చడం జరిగిందని ఆయన తనయుడు కళాశాల చైర్మన్ ఎం.వి అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరి గిందని కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ సుధాకర్ రెడ్డి తెలిపారు. కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులు రక్తదాన శిబిరం నందు స్వచ్ఛందంగా పాల్గొని దాదాపు 102 యూనిట్ల రక్తదానం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అవినాష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం నిర్వహించడం వలన ఆపదలో ఉన్న ఎంతోమందికి ప్రాణ భిక్ష మరియు వారికి ప్రాణదాత ఇవ్వడం కూడా జరుగుతుందని అన్నారు.నేటి రక్తదానం రేపటి ప్రాణ దానమని ఆయన వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్, డాక్టర్ ఈశ్వర సురేంద్ర,డాక్టర్ నాగవేణి, డాక్టర్ పవన్ కుమార్,డాక్టర్ మమతలక్ష్మి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

వడదెబ్బ శిశుసంరక్షణకై నివారణ చర్యలు-డాక్టర్:రమేష్ రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: శిశు సంరక్షణపై పెరుగుతున్న పగటి ఉష్ణోగ్రతలు ప్రతికూల ప్రభావాలు లేకపోలేదని వారి సంరక్షణకై తల్లిదండ్రులు మరియు కుటుంబసభ్యులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పి హెచ్ సి తలుపుల ప్రదాన వైద్యా ధికారి డాక్టర్ రమేష్ రెడ్డి సూచించారు.బుధవారం కావలిపల్లి సచివాలయంలో పాలిచ్చు తల్లులు వారి కుటుంబసభ్యుల కు "వడదెబ్బ - శిశుసంరక్షణ" పై అవగాహన కార్యక్రమం తమ సిబ్బందితో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ వివ రిస్తూ అప్పుడే పుట్టిన శిశువునుండి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని,పాలిచ్చు తల్లి మాత్రం వడదెబ్బకు గురికాకుండా ఉండాలని లేనిచో ఆ ప్రభావం బిడ్డపై చెడు ప్రభావం పడుతుందని,బాగా ద్రవాహారాలు,పౌష్టికాహారం తీసు కుని,నీడ మరియు చల్లని ప్రదేశం తల్లిబిడ్డ ఉండాల్సిన ఆవశ్య కతను వివరించారు, అధిక ఉష్ణోగ్రతలు నుండి జాగ్రత్తలు పాటిస్తూ వ్యక్తిగత,పరిసరాల ,చేతుల శుభ్రత విధిగాపాటిస్తూ , సూచించిన సమయానికి వయస్సు వారిగా, వ్యాధినిరోధక టీకాలు,ఐరన్ సిరప్, విటమిన్ ద్రావనము తప్పక ఇప్పించి పిల్లలకు వ్యాధినిరోధకతను పెంచే చర్యలు చేపట్టాలని డాక్టర్ రమేష్ రెడ్డి శిశువుల తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్యసిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కలగానే రోళ్ల మడుగు నీటి పథకం

విశాలాంధ్ర -సుండుపల్లె : 2019 ఎన్నికల సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఇచ్చిన హామీలు కలగానే మిగిలిపోయా యి. రోళ్లమడుగు నీటి పథకంతో కరవు సీమలో ప్రజల దాహార్తి తీరుస్తుందని ఎదురు చూస్తున్న ప్రజలకు నిరీక్షణే మిగులుతోంది. ఆరేళ్ల కిందట, తెలుగుదేశం ప్రభుత్వంలో వెనుక బడిన ప్రాంతాలకు కేటాయించిన అభివృద్ధి నిధుల నుంచి రూ.50 కోట్లతో రోళ్ల మడుగు నీటి పథకం మంజూరైంది. 2018 నాటికి పూర్తి కావాలన్నది లక్ష్యమైనా పనులు పూర్తి కాలేదు. కొన్ని పనులు పూర్తి కాగా వాటికి రూ.13 కోట్ల చెల్లింపులు జరిగాయి. ఆ తర్వాత గడువు దాటిపోవడంతో నిధులు నిలిచిపోయాయి. దీంతో నిధులు లేక ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయి. మూడేళ్లుగా నిధుల కేటాయింపుల కోసం ఎదురు చూపులే తప్ప ముందుకు అడుగు పడలేదు. రోళ్ల మడుగు పథకం ప్రారంభంలో 163 పల్లెలకు తాగు నీరు అందించడమే లక్ష్యం కాగా జీఎస్టీ రావడం, నూతన ధరల కారణంగా పనులు ప్రారంభమయ్యే సమయానికి లక్ష్యం 86 పల్లెలకు పరిమితమైం ది. ఇప్పటి వరకు రోళ్లమడుగు సమీపంలో బాహుదానదిలో రెండు ఇన్ఫిల్ట్రేషన్ బావులు, ఒక కలెక్షన్ బావిల నిర్మాణం,ఫుట్ బ్రిడ్జి నిర్మాణం మాత్రమే పూర్తయింది. విద్యుత్తు సరఫరాకు అవసరమైన విద్యుత్తు నియంత్రికలు ఏర్పాటు చేశారు. కొంత మేర ప్రధాన పైపులైన్ల నిర్మాణం పూర్తయింది. పది ఉపరితల ట్యాంకుల నిర్మాణం ప్రారంభమై అర్ధాంతరంగా ఆగాయి. 1700 కిలో లీటర్ల సంప్ నిర్మాణంతో పాటు సానిపాయి సమీపంలో ఒక జీఎల్ఆర్ నిర్మాణం కావాల్సి ఉంది. పొలిమేరపల్లి, చిన్నగొల్లపల్లి, మడితాడు, సుండుపల్లి, రాయవరం గ్రామాల పరిధిలో 86 పల్లెలకు ఈ పథకం పూర్తయితే నీరందుతుంది. ఎంతో ప్రతిష్టాత్మకంగా తెలుగుదేశం ప్రభుత్వంలో ఇంటింటికి తాగునీరు కులాయి ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో ఈ పథకం ప్రారంభమైంది. అయితే అప్పటి ఎమ్మెల్యే పార్టీ మారడంతో నీటి పథకం పనులు నిలిచిపోయాయని టిడిపి నాయకులు ఇప్పటికి విమర్శిస్తూ ఉన్నారు. మళ్లీ 2024 ఎన్నికలు సమీపిస్తున్నాయి తాగునీటి సమస్య మాత్రం పరిష్కారం కాలేదు. శాశ్వత తాగునీటి సమస్యను పరిష్కరించి ఎన్నికలకు వస్తామని అధికార పార్టీ నాయకులు చెప్పిన హామీలు పరిష్కరించి ఎన్నికలకు వస్తారా లేదా...! అనేది వేచి చూడాలి.

రూ.50 కోట్లతో ప్రతిపాదనలు- శ్రీనివాసులు రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ డి ఈ: జల జీవన్ పథకం కింద రూ. 50 కోట్ల రూపాయలతో ప్రతిపాదన లు పంపినట్లు ఆర్డబ్ల్యూఎస్ డిఈ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నిధుల కొరత వల్లే రోళ్ళమడుగు మంచినీటి పథకం (ప్రాజెక్టు) ఆగిందని ఈ ఏడాది ఎన్నికల తర్వాత మొదలు అవ్వచ్చు అన్నారు.

టిడిపి గెలిస్తేనే తాగునీరు- తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కల్లే రెడ్డప్ప: తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కల్లే రెడ్డప్ప మాట్లా డుతూ రాష్ట్రం వ్యాప్తంగా అన్ని చోట్ల సమస్యలే ఉన్నాయని ఈ సమస్యలు తీరాలంటే తెలుగు దేశం పార్టీ అధికారం లోకి వస్తేనే తీరతాయని మండలంలో మంచినీటి సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు.

ఝరికోన ప్రాజెక్టు కాల్వలకు మోక్షం లేదా?

సాగునీటి కోసం రైతుల ఎదురుచూపులు
ఝరికోన ప్రాజెక్టు నీరు సద్వినియోగం కోసం...మొరవ మరమ్మతులు చేయించండి

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి కరువు ప్రాంతమైన మండల రైతుల కు ప్రయోజనకరంగా ఉంటుందనే ఉద్దేశ్యంతో బాహుదా నది పరీవాహ క ప్రాంతం ఎగువ భాగమైన ఝరికోన ప్రాజెక్టు నిర్మాణం జరిగి సుమారు 14 సంవత్సరాలు పూర్తయినా ఇప్పటికీ సాగు నీటి కాలువల నిర్మాణానికి నోచుకోని ప్రాజెక్టు ఏదైనా రాష్ట్రంలో ఉందంటే అది ఝరికోన ప్రాజెక్టు అని చెప్పొచ్చు ఇప్పట్లో జరికోన ప్రాజెక్టు కాలువల కు మోక్షం లేనట్టు తెలుస్తోంది. ప్రాజెక్టు పూర్తి అయినప్పటి నుండి 14 సంవత్సరాల్లో పూర్తిస్థాయి లో నిండి మొరవ రావడం రెండు, మూడు సార్లు మాత్రమే దీంతో ఆ ప్రాజెక్టు దిగువ భాగాన ఉన్న ఆయకట్టు దారులు ఎంతో సంతోషపడ్డారు ఇక తమ పొలాలు బీళ్ళు పెట్టవలసిన అవసరం లేదని కలలు కన్నారు అయితే వాళ్ళు కన్న కలలు కలగానే మిగిలిపోయాయి కాలువలు ఊసే లేకపోవడంతో వాళ్ల పొలాలు బీళ్లుగాన్నె మిగిలిపోయాయి ఈ ప్రాజెక్టు కాలువలు పూర్తయితే సుమారు పదివేల ఎకరాలు సాగవుతుంది. వర్షాలకు ఝరికోన ప్రాజెక్టు నిండు కుండలా మారింది అయితే ఇప్పటికైనా నీటి కాలువల పనులకు మోక్షం ఎప్పుడొస్తుందా అని రైతులు ఎదురుచూస్తున్నారు. కరువంటే టక్కున గుర్తుకొచ్చే ప్రాంతం ఏదైనా ఉందంటే రాయలసీమ అందులో బాగా వెనుకబడిన ప్రాంతం సుండుపల్లి లోని ఎగువ ప్రాంతాలు అని చెప్పొచ్చు రాయచోటి నియోజకవర్గంలోని సంబేపల్లి మండలం చిత్తూరు జిల్లాలోని కెవిపల్లి మండలాలకు తాగునీరు సుండు పల్లె మండల రైతులకు సాగునీరు తాగునీరందించే లక్ష్యంగా నిర్మించిందే ఝరికోన ప్రాజెక్టు అని ప్రాజెక్టు 0.75 టిఎంసిల నీటి సామర్థ్యంతో ఈ ప్రాజెక్టును 2006 సంవత్సరంలో అప్పటి ముఖ్య మంత్రి దివంగత నేత రాజశేఖరరెడ్డి ప్రారంభిం చారు. 2010 నాటికి ప్రాజెక్టు పూర్తి అయ్యింది జరుగుతున్న ప్రాజెక్టు కట్టి 14 సంవత్సరాలు పూర్తి అయినా ఇప్పటికీ ఈ ప్రాజెక్టు సాగునీటి కాల్వ లు లేక ఆయకట్ట రైతులకు పూర్తి స్థాయిలో ఉపయోగపడటం లేదు సుం డుపల్లి మండలం సంబేపల్లి మండలా లకు కలిపి పది వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలని ప్రభుత్వ లక్ష్యంతో తొలుత ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభించారు. అయితే ఈ ప్రాంత ప్రజా ప్రతి నిధులు పట్టించుకోకపోవడం దారుణం అని పరువు అంటున్నారు.

కాలువల నిర్మాణం ఎప్పుడో...?: అప్పటి దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ ప్రాజెక్టు నిర్మాణం పనులు మొదలైన ఆయన మరణం తర్వాత ఈ ప్రాజెక్టును పట్టించు కున్నవారు లేరన్న విమర్శలు ఉన్నాయి 2009 లో ముఖ్యమంత్రి అయినా రోశయ్య కాలువ నిర్మాణం పనుల సర్వే కోసం పదిహేడు కోట్ల విడుదల చేశారు అప్పట్లో సర్వే పనులు కూడా పూర్తిచేశారు అయితే కాలువల వ్యయం పెరగడంతో ఇప్పటికీ కాలువల పనులు మొదలు కాలేదు రోశయ్య అనంతరం కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకో గానే ఝరికోన ప్రాజెక్టు నిర్దేశిత లక్ష్యం పూర్తిగా మారిపోయింది కాలువలు ఊసే లేకుండా ఈ ప్రాజెక్టు నుంచి పీలేరు నియోజకవర్గానికి సాగునీళ్లు పేరుతో తీసుకెళ్లిపోయారు దీంతో ఝరికోన ప్రాజెక్టు పైన రైతులు ఆశలు వదులుకున్నారు అయితే 2014 ఎన్నికలకు ముందు ఈ ప్రాజెక్టు నుంచి సుండుపల్లె మండలానికి గ్రావిటీ ద్వారా కాల్వల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అయితే కరవుతో తెలుగుదేశం ప్రభుత్వం వచ్చినా ఈ ప్రాజెక్టు గురించి ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు ఐదు సంవత్సరాలు గడిచి పోయి ఈ ప్రాజెక్టు నుంచి గ్రావిటీ ద్వారా కాల్వల నిర్మాణం జరిగితే సుండుపల్లి మండ లంలోని రైతులకు ఎంతగానో ఉపయోగక రంగా ఉంటుంది మండలంలో చాలా గ్రామాలలోని చెరువులకు నీళ్లు ఇవ్వడంతో పాటు త్రాగునీటి పథకాలను ఏర్పాటు చేసుకోవచ్చు తమ ప్రాంతానికి కాల్వల ద్వారా నీటిని అందించాలని సుండుపల్లి మండల రైతులు ప్రజలు కోరుకుంటున్నారు.

2024 ఎన్నికలే టార్గెట్..

ప్రధాన పార్టీలు హోరా హోరీ.!- నియోజకవర్గాలలో సుడిగాలి పర్యటన
పోటా పోటీ కార్యక్రమాల నిర్వహణ- ఉమ్మడి కడప జిల్లాలో వేడెక్కుతున్న రాజకీయం

విశాలాంధ్ర -రాజంపేట: రానున్న సార్వత్రిక 2024 ఎన్నికలే లక్ష్యంగా రాజకీయ నాయకులు పావులు కదుపుతున్నారు. అధికార పార్టీతో పాటు, ప్రతిపక్షాలు దూకుడు పెంచాయి. నియోజకవర్గాలపై క్యాడర్ దృష్టి సారించి పోటాపోటీగా కార్యక్ర మాలు నిర్వహిస్తున్నాయి. ఇప్పటికే ప్రాజెక్టుల సందర్శన పేరుతో చంద్రబాబునాయుడు పర్యటించగా, యువగళం పాదయాత్ర పేరుతో నారా లోకేష్ ఉమ్మడి జిల్లాలో పాదయాత్ర నిర్వహించారు. అన్నమయ్య జిల్లా నూతన రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన చమర్తి జగన్మోహన్ రాజు గెలుపే లక్ష్యంగా పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాలలో సుడిగాలి పర్యటన చేస్తున్నారు.బీజేపీ సైతం రాష్ట్ర అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన పురంధేశ్వరి రాజంపేటలో భారీ స్థాయిలో కార్యక్రమాన్ని నిర్వహించి అధికార పార్టీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఇలా ఎవరికి వారి జిల్లాలో పర్యటిస్తూ.. తమ ఉనికిని చాటుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇటీవల జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీ కండువా వేసుకున్న యల్లటూరి శ్రీనివాసరాజు నియోజవర్గంలో సుడిగాలి పర్యటన చేస్తూ పార్టీ బలోపితానికి కృషి చేస్తున్నారు. వైసిపి ప్రభుత్వ అరాచక పాలనను ప్రజల్లోకి తీసుకువెళ్లి జనసేన పార్టీకి ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలకు సూచిస్తున్నారు. ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో ఇలా ఉమ్మడి కడప జిల్లాల పరిధిలో రాజకీయ వాతావరణం ఒక్క సారిగా వేడెక్కుతోంది.ఉమ్మడి కడప జిల్లాల్లో అధికార పార్టీతో పాటు ప్రతిపక్ష పార్టీలు దూకుడు పెంచుతున్నాయి. వచ్చే ఎన్నికలే టార్గెట్ గా ముందుకు పోతున్నాయి. అధికార పార్టీని ఢీ కొట్టేందుకు టిడిపి, జనసేన కలిసి సిద్ధమవుతున్నాయి. నియోజకవర్గాలపై నేతలు ప్రధాన దృష్టి కేంద్రీకరించి, ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. గ్రామస్థాయి నుండి నియోజకవర్గ స్థాయి వరకు క్యాడర్ పై దృష్టి పెట్టి కార్యక్రమాలు చేస్తున్నాయి. ఇప్పటి నుంచే ప్రయ త్నాలు మొదలు పెట్టారు. ఇప్పటికే ప్రతిపక్ష టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రాజెక్టుల సందర్శన పేరుతో కడప మరియు అన్నమయ్య జిల్లాలో ఉన్నటువంటి ప్రాజెక్టును సందర్శించగా, యువగళం పేరుతో నారాలోకేష్ ఉమ్మడి కడప జిల్లాలో పాదయాత్ర చేపట్టారు. ఇక బీజేజీ రాష్ట్ర అధ్యక్షులురాలు పురంధేశ్వరి రాజంపేటలో బిజెపి నేతలతో కలిసి సమావేశం నిర్వహించి ప్రభుత్వ విధానాలపై మండిపడ్డారు. ఇక అధికార వైసీపీ నేతలు ఎక్కడి క్కడ నియోజకవర్గాల పై దృష్టి సారిస్తున్నారు. అంతే కాదు జనసేన కూడా నిత్యం ప్రజల్లో ఉండేందుకు పవన్ అన్న ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహి స్తూ జనసేన గెలుపే లక్ష్యంగా భారీ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇలా రాజకీయ పార్టీలు ఎవరికి వారు తమ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తుండటంతో జిల్లాల్లో రాజకీయ వాతావరణం ఒక్క సారిగా వేడెక్కు తోంది. అధికారా వైసీపీ ఎమ్మెల్యేలు గ్రామాల్లో తిరుగుతూ క్యాడర్ కు నమ్మ కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. అధికార పార్టీకి తిరుగు లేదనే విధంగా ప్రయ త్నాలు చేస్తున్నారు. వైసీపీ ప్రభు త్వం చేపట్టిన సంక్షేమ పథకాల పంపిణీలో నేరుగా పాల్గొన్నారు. వీరికి ధీటుగా ప్రతిపక్ష పార్టీలు వ్యూహాలు పన్నుతున్నాయి. పార్టీబలోపేతంతో పాటు వచ్చే ఎన్ని కలను దృష్టిలో పెట్టుకుని ప్రయత్నాలు మొదలు పెట్టారు. గ్రామ స్థాయి నుంచి కార్యక్రమాలు మొదలు పెట్టారు. క్యాడర్ ను కదిలించే ప్రయత్నాలు చేస్తున్నారు.జిల్లాల్లో చంద్రబాబు, లోకేష్ కార్యక్రమాలు విజయవంతం కావడంతో ఆపార్టీశ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. జిల్లాల్లోని నేతలు, కార్యకర్తలను కలుపుకుని నియోజకవర్గాల పరిధిలో బలోపేతం చేయాలని దృష్టి పెట్టారు. టీడీపీ నేతలు ఒకేతాటి పై నడుస్తుండటంతో కార్యకర్తల్లో మనోసైర్యం పెరుగుతోంది. వచ్చే ఎన్నికలకు పదును పెట్టాలని సూచిస్తున్నారు. అంతే కాదు చేరికలపైన దృష్టి పెడుతున్నారు. బలమైన నేతలను పార్టీలో చేర్చుకునే ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నట్లు సమాచారం.ఇదిలా ఉండగా అధికార వైసీపీ నేతలు సైతం ధీమాతో ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ అధికారం త మదేననే ధీమాను వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంది. వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జిల్లాల్లోని నియోజకవర్గాలంతా కలియ తిరుగుతూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్నారు. ప్రజా సమస్యల పై తీవ్రంగా స్పందిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో వివిధ కారణాలతో పింఛన్లు ఆగిపోయిన వారందరికీ తిరిగి పెన్షన్ వచ్చేలా అధికార పార్టీ నాయకులు కృషి చేస్తున్నారు. ఓ వైపు సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండగా నియోజకవర్గాలలో అన్ని పార్టీ నాయకులు స్పీడ్ పెంచారు.ఈ నేపథ్యంలో ఉమ్మడి కడప జిల్లాల్లో రాజకీయ పార్టీలు అప్రమత్తం అవుతున్నాయని చెప్పడంలో సందేహం లేదు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తలపడేందుకు వైసీపీ, టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు సిద్ధంగా ఉన్నామనే సంకేతాలు ఇస్తున్నాయని చెప్పడంలో

రాష్ట్ర స్థాయి సదస్సులో పీజి విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర –కడప : కడప నగర శివారులోని గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ రిమ్స్‌లో ప్రతిభ కనబరిచిన పీజీ విద్యార్థుల ను ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ సురేఖ అభినందించారు.వారు మాట్లాడు తూ విశాఖపట్నంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఫోరెన్సిక్ మెడిసిన్ సదస్సు లో కడప ప్రభుత్వ వైద్య కళాశాల రిమ్స్ ఫోరెన్సిక్ మెడిసిన్ మొదటి సంవత్సరం పీజీ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈనెల 16, 17 తేదీన జరిగిన రాష్ట్రస్థాయి సదస్సులో డాక్టర్ కె. ఆమని పోస్టర్ ప్రజెంటేషన్ లో తృతీయ బహుమతి పొందారు. డాక్టర్ ఏ. నిఖిల్ సింగ్ క్విజ్ లో విన్నర్ గా, డాక్టర్ ఏ ఖాదర్ బాషా క్విజ్ లో రన్నర్ గా బహుమతులు గెలిచారు. ఈ సందర్భం గా ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.సురేఖ డాక్టర్ టి. శారద గారు విద్యార్థులను మరియు ఫోరెన్సిక్ విభాగ ఫ్యాకల్టీ ని అభినం దించారు.ఫోరెన్సిక్ విభాగాధిపతి డాక్టర్ బి. వెంకటేశులు, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ మరియు ఇతర ఫ్యాకల్టీకి ప్రోత్సాహం అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు.

వైవీయూ పరిశోధక విద్యార్థికి రూ.30 లక్షల ఫెలోషిప్

విశాలాంధ్ర– కడప వైవీయూ : యోగి వేమన విశ్వా విద్యాల యం, జియా లజి శాఖ డీఎస్టీ ఇన్ స్పైర్ ఫెలో పరిధిలో పీహెచ్డీ పూర్తిచేసిన డా బాదవల్లి ప్రదీప్ కుమార్ కి భారత ప్రభుత్వ డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ – సైన్స్ అండ్ ఇంజనీరింగ్ బోర్డు నేషనల్ ఫెలోషిప్ కింద పరిశోధన కోసం 30 లక్షల ఫెలోషిప్ మంజూరు చేసారు. క్లైమేట్ చేంజ్ ఇంపాక్ట్ ఆన్ ల్యాండ్ డీగ్రేడషన్ అనే అంశం మీద పరిశోధనలు చేయడం కోసం నేషనల్ జియోఫిసికాల్ రీసెర్చ్ ఇన్ స్టిట్యూట్ సి.యస్.ఐ.ఆర్ శాస్త్రవేత్త డా. సత్రం మార్గదర్శనమ్ నందు ఈ పరిశోధనలు చేయబోతున్నారు. విశ్వవిద్యాలయంలో ఆచార్య. కే.రఘు బాబు మార్గదర్శ కంలో ప్రదీప్ కుమార్ ఇదివరకే పీహెచ్డీ పూర్తి చేశారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్, రిజిస్ట్రార్ వై.పి. వెంకటసుబ్బయ్య, ప్రిన్సిపాల్ ఆచార్య స్. రఘునాథ రెడ్డి, డీన్ ఫాకల్టీ అఫ్ సైన్సెస్ ఆచార్య. కె కృష్ణా రెడ్డి, జియాలజి అధ్యాపకబృందం ప్రదీప్ కుమార్ ను అభినందించారు.

ప్రాంగణ ఎంపికలలో విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర– కడప కార్పొరేషన్ : కే.ఎస్.ఆర్. ఎం మేనేజ్మెం ట్ స్టడీస్, కే.ఎల్.ఎం మహిళా కళాశాలలో ఎం.బి.ఎ చివరి సంవత్సరం చదువు తూ 2024 లో ఉత్తీర్ణులు అయ్యే విద్యార్థులు ప్రాంగణ ఎంపికల్లో ప్రతిభ చాటారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.జి.నాగమణి తెలిపారు. ప్రముఖ బహుళ జాతీయ సంస్థ అయిన డేమియం రీసెర్చ్ (పూణే) కంపెనీ వారు మంగళవారం (19.03.2024) వ తేదీన నిర్వహిం చిన ఈ ప్రాంగణ ఎంపికలలో 9 మంది విద్యార్థులు ఎంపికయ్యారని తెలియజేశారు. ఎంపికైన అయిన వారికి ట్రైనింగ్ కాలవ్యవధిలో ఏడాదికి 2.52 ఎల్‌పిఎ వేతనం వుంటుందని తెలుపుతూ ఎం.బి.ఎ ఉత్తీర్ణులైన వారు కంపెనీలో రిపోర్ట్ చేయాలని తెలియజేసారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్, ట్రీసరీ కందుల రాజేశ్వరమ్మ, వైస్ ఛైర్మెన్ కందుల మదన్ మోహన్ రెడ్డి , మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి. ప్రేమ్ కుమార్, అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల, ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నాగమణి ,కే.ఎల్.ఎం మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.రత్నమ్మ, కళాశాల సీనియర్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ అర్.నాగరాజు ,హెచ్.ఆర్ ఎగ్జిక్యూటివ్ లీనా రాస్తాపూర్ , ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ విభాగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి పట్టని అధికారులు, పాలకులు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో జరిగిన మీడియా సమా వేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి జకరయ్య, ప్రధాన కార్యదర్శి ఎస్ఏ సత్తార్‌లు మాట్లాడుతూ జిల్లాలోనూ కడప నగరం లోనూ తీవ్ర మంచినీటి సమస్య ఏర్పడింది. పాలకవర్గానికి ఎన్నికల కక్కుర్తి పట్టిందే కానీ మంచినీటి సమస్యపై ముందస్తు చర్యలు చేపట్టడంలో విఫలమైంది. నీటి ఎద్దడికి ప్రధాన కారణం వైఎస్ఆర్ సిపి, టీడీపి ప్రభుత్వ పాలనాలలో ఇసుక దోపిడీయే కారణం. భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. ఎన్నికల కోడ్ వచ్చినప్పటికీ ఇసుక దోపిడీ యథేచ్ఛగా కొనసాగుతోంది. అధికారులు, పోలీసులు మామూళ్ల మత్తులో జోగుతున్నారు. కొన్నిచోట్ల ప్రజలే ఇసుక దోపిడీని అడ్డుకుంటూ ఉంటే పోలీసులు దగ్గరుండి మరీ విడిపిస్తున్నారు. ఇప్పటికే నాలుగు ఐదు రోజులకోసారి నీళు వదులుతుంటే అవి కూడా చాలీచాలక ప్రజలు మంచినీటి కటకట అనుభవిస్తున్నారు. ఈ సంవత్సరం తీవ్రమైన ఎండలతో పాటుగా కరువు విలయతాండవం చేస్తుందని వాతావరణశాఖ అధికారులు ముందుగా హెచ్చరించిన కానీ ముందస్తు చర్యలు తీసుకోవ డంలో పాలకవర్గం, అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. నీటి కరువు ఇంకా తీవ్రమైనప్పుడు ప్రకృతి వైపరీత్యాల మీద యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవలసి వచ్చినప్పుడు తీసుకునే చర్యలకు లెక్క పక్కలు లేకుండా ఇష్టం వచ్చినట్లు ఖర్చుపెట్టి పాలకవర్గానికి, అధికారులకు, కాంట్రాక్టర్లకు వరం అవుతుంది. శవాల మీద చిల్లర ఏరుకునే వారిలా వీరంతా అడ్డదారులలో సంపా దించుకు నేందుకు మార్గం సుగమం చేసుకుంటారు. మైలవరం జలాశయం నుండి అర్ధ టీఎంసీ నీళ్లను పెన్నా నదిలోకి వదిలినా కానీ ఎండిపోయిన పెన్నానదిలో స్పీపేజి అయిపోతున్నాయి. లింగంపల్లి వద్ద తాత్కాలికంగా నీరు నిలబెట్టడానికి ప్రతి సంవత్సరం ఇసుక మూటలతో ఆనకట్ట వేస్తున్నారు. వర్షాకాలం అది కాస్త కొట్టుకుపోతుంది. అక్కడ చెక్ డ్యామ్ కడితే శాశ్వతంగా ఉంటుంది. ఈ విషయం అధికారులకు తెలుసు అయినా కాసుల కక్కుర్తితో అధికారు లు పని కానిస్తుంటారు నీటి సరఫరా కోసం కాంట్రాక్టర్ల దొంగ లెక్కలు రాస్తున్నారు. ఇంకా మూడు టీఎంసీల నీరు అయితే కానీ ఈ ఎండా కాలానికి కడపకు మంచినీటి కొరత తీరదు. కానీ సరఫరా చేయవలసిన మైలవరం, గండికోట జలాశయాలలో కావలసినంత నీరు లేదు. ఇలాంటి తీవ్ర మంచినీటి ఎద్దడికి పాలకవర్గం, అధికారుల ముందస్తు చర్యలు లేకపోవటమే కారణం. ఎన్నికల కోడ్ వచ్చినందున ఇకనైనా అధికారులు ముందస్తు చర్యలు తీసుకుని అవినీతికి తావివ్వకుండా మంచినీటి ఎద్దడిని నివారించాలని డిమాండ్ చేశారు. లేకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కదిరి ప్రసాద్, నాసిర్ ఖాన్, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఆసిఫ్ ఖాన్ మరియు సూర్యుడు పాల్గొన్నారు.

వీరబల్లిలో బ్యాంక్ ఆఫ్ బరోడా ఏర్పాటు హర్షనీయం

విశాలాంధ్ర- వీరబల్లి: అన్నమ య్య జిల్లా మారు మూల ప్రాంత మైన వీరబల్లి మం డల కేంద్రంలో బుధవారం బ్యాంక్ ఆఫ్ బరోడాను ఏర్పాటు చేయడం హర్షనీయమని సురేంద్రారెడ్డి తెలిపారు.బరోడా బ్యాంకును హైదరాబాద్ డివిజనల్ మేనేజర్ గోవింద ప్రసాద్ వర్మ మరియు అసిస్టెంట్ జనరల్ మేనేజర్ మరియు రీజినల్ హెడ్ పోలు అమర్నాథ్ రెడ్డిలు కలిసి ప్రారంభించారు.గతంలో వీరబల్లిలో గ్రామీణ బ్యాంకు ఉండేది. ప్రస్తుత అభివృద్ధి దిశగా వీరబల్లిలో రైతులు, వ్యాపారులు, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోకుండా బ్యాంక్ తో పాటు ఏటిఎం సెంటర్ ఏర్పాటు చేయడంతో అందరికి సులువుగా లావా దీవిలు జరుగుతాయ న్నారు.అర్చకులు రామస్వామి మేళ తాళాల మధ్య పూర్ణ కుంభంతో బ్యాంక్ అధికారులను స్వాగతిం చారు. అనంతరం వీఆర్డీఎస్ సంస్థ ఆధ్వర్యంలో స్టేట్ హెడ్, రీజనల్ హెడ్ పోలు అమర్నాధ్ రెడ్డిని శాలువాతో సన్మానించా రు. ఈ కార్యక్రమం లో ఎస్వీకేఆర్ కళాశాల ప్రిన్సిపాల్ పోలు ధర్మారెడ్డి, డైరెక్టర్ రవి శేఖర్ రెడ్డి , వీఆర్డీఎస్ ట్రెజరర్ బాబు రాజేంద్రప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

40వ వార్డులో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర– ప్రొద్దుటూరు: మున్సిపల్ పరి ధిలోని 40వ వార్డులో ఎమ్మె ల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి, సతీమణి రాచమల్లు రమాదేవిలు కౌన్సిలర్ రావులకొల్లు అరుణ, రావులకొల్లు నాగేంద్రల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులకు కౌన్సిలర్ రావులకొల్లు అరుణతో పాటు వార్డు వైకాపా నాయకులు, కార్యకర్తలు బాణాసంచాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ జరగబోవు ఎన్నికలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుర్తు ఫ్యాన్‌కు ఓటు వేయాలని అభ్యర్ధించారు. తనను ఎమ్మెల్యేగా, ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్ రెడ్డిని, ఎంపీగా వైఎస్ అవినాష్ రెడ్డిని గెలిపించాలని కోరారు. వార్డు ప్రజల అపూర్వ ఆదరణకు వైకాపా గెలుపుపై విశ్వాసం పెరిగిందని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్య మంత్రి జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ప్రతి కుటుంబానికి మేలు జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్‌రెడ్డితో పాటు వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఓటు వేయాలి :అర్బన్ సిఐ

విశాలాంధ్ర – రైల్వేకోడూరు : ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నిర్భయంగా ఓటు వేయాలని అర్బన్ సిఐ టి.బాబు ప్రజలకు భరోసా ఇచ్చారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, ఎస్పీ కృష్ణారావు అదేశాల మేరకు రాజంపేట డిఎస్పి వివిఎన్ కె చైతన్య అధ్వర్యంలో బుధవారం ఓబనపల్లి లో స్థానిక పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు కలిసి కవాతు నిర్వహించామని సిఐ తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని 21 గ్రామ పంచాయతీలలో దశల వారీగా కవాతు నిర్వహిస్తామన్నారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. పోలీసు నిబంధనలు అతిక్రమిస్తే వేటు తప్పదన్నారు. ఎన్నికలను సమర్థవం తంగా ప్రశాంతంగా నిర్వహించేందుకు స్థానికులు అందరూ పోలింగ్ అధికా రులకు, పోలీసులకు సహక రించాలని కోరారు. పోలింగ్‌పై స్థానిక పెద్దలకు అవగా హన కల్పించారు. కొత్త వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచి పోలీసులకు సమా చారం అందించాలన్నారు. పాతనేరస్తుల కదలికలపై నిఘా ఉంచామన్నారు. బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. ప్రధాన రహదారులలో డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అతివేగం ప్రమాద కరమన్నారు.అనుమానిత ప్రాంతాలను అడుగడుగునా ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఎస్ఐ హసావత్ డాక్టర్ నాయక్, హెడ్ కానిస్టేబుల్ కాటమయ్య, పోలీసు సిబ్బంది, కేంద్ర సాయుధ బలగాలు కవాతు లో పాల్గొన్నారు.

ప్రజల కోసం కష్టపడే నాయకుడు రవీంద్రనాథ్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నిత్యం ప్రజల కోసం శ్రమించే ప్రజానా యకుడు మా కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి అని బేడా బుడగ జంగం హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు వైసీపీ యువజన జిల్లా కార్యదర్శి పస్తం అంజి అన్నారు. బుధ వారం అంజి ఆధ్వర్యంలో కమలాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గా నియమానితులైన కమలాపు రం శాసనసభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి మేనమామ పి రవీంద్రనాద్ రెడ్డి ని వారి క్యాంపు ఆఫీ సునదు కలిసి పూల బొకే ఇస్తు శాల్వా తో సన్మానిచ్చి శుభాకాంక్షలు తెలిపి నారు. పస్తం అంజి మాట్లాడుతూ ప్రజల బాగు కొరకు కష్టపడే మంచి మనస్సున నాయకులు అని అలాటి నాయకున్ని 3డో సారి ఎమ్మెల్యేగా గెలి పించు కోవా ల్సిన బాధ్యత ప్రజలపైనే ఉందన్నారు. ఈ కార్యక్రమములో. యాసిన్ బాషా రాముడు తులసి కుమార్ ఆంజనేయులు మంత య్య వెంకటేష్ బాలు పాల్గొన్నారు.

వరద సమక్షంలో టీడీపీలో కౌన్సిలర్ చేరిక

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: మాజీ ఎమ్మె ల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి హయాంలో 22వ వార్డు కౌన్సిలర్ వై.ఎస్ మహమ్మద్ గౌస్ తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ మాజీ కౌన్సిలర్ దివంగత నేత వై.ఎస్ మహమ్మద్ తనయుడు కౌన్సిలర్ వై.ఎస్ మహమ్మద్ గౌస్ టీడీపీలో చేర డం ఎంతో ఆనందాయకం అన్నారు. దివంగత వై.ఎస్ మహమ్మద్ గత 40సంవత్సరాలుగా రాజకీయాలలో ఉంటూ మంచి పేరును సంపాదించు కున్నారని అన్నారు. ఆయన తనయుడు వైఎస్ మహమ్మద్ గౌస్ టీడీపీలో చేరడం ఈ ప్రాంతంలో టీడీపీ బలోపే తం చేయడమేనన్నారు. కౌన్సిలర్ మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ మా తండ్రి వైఎస్ మహమ్మద్ వైసీపీలో చేరడంతో సోములవారిపల్లె గ్రామపం చా యతీని ఏకగ్రీవం చేయడమే కాకుండా, 5వార్డులలో కౌన్సిలర్ల ఏకగ్రీవం చేసిన ఘనత ఉందన్నారు. తన వార్డు ఉన్న ఎర్రగుంట్ల రోడ్డులో జెండా చెట్టు పడగొట్టడంతో తాను ముస్లిం, మైనార్టీలే అడ్డుకోవడం జరిగిందన్నారు. అనాటి నుండి వైసీపీ పార్టీలో తనకు విలువ లేదని, పైగా సస్పెండ్ కూడ చేశారన్నారు. వరద రాజుల రెడ్డి హయాంలో టీడీపీలో చేర డం పెద్దాయనకు పూర్తి స్థాయి తాము మద్దతు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల కొండా రెడ్డి, మాజీ ఎంపీపీ రాఘవరెడ్డి, ము న్నా, బేపారి జాకీర్, ఆరిఫ్ పాల్గొన్నారు.